RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :298 సోమవారం, ఫిబ్రవరి 23, 2026, పేజీలు -20 వెల :5/-

## కేసీఆర్, హరీశ్ రావు చౌకబారు విమర్శల వల్ల తెలంగాణ గౌరవాన్ని దెబ్బ తీయకండి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

మా ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు, ప్రతిపక్షం చేసే సూచనలను స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నాం

- సీఎం రేవంత్ రెడ్డి

## ఏఐ సదస్సులో ఆ రెండు అవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయి

### సైబర్ నేరాల పట్ల హెచ్చరిక జారీ చేసిన నరేంద్ర మోదీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల ముగిసిన 'ఏఐ ఇంపాక్ట్' సదస్సుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. దీని ద్వారా కృత్రిమ మేధ రంగంలో భారతదేశ అద్భుతమైన సామర్థ్యాలను ప్రపంచానికి చూపించామని అన్నారు. ఆదివారం 131వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ దేశాలను ఆకర్షించిందని అన్నారు. ఈ సదస్సులో ముఖ్యంగా - మిగతా2లో

# చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం రేవంత్‌రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహరిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చౌకబారు విమర్శలు చేయొద్దని హితవు పలికారు. అక్కడ సెటిల్ అయిన వారికి తామెందుకు సహకరిస్తామని ప్రశ్నించారు. ములుగు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తుపాకులగూడెం దేవాదుల ప్రాజెక్టుని సందర్శించారు. దేవాదుల పనుల పురోగతిపై అధికారులతో సీఎం రేవంత్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పక్క రాష్ట్రాల వారితో చర్చించి తెలంగాణ నీటి హక్కులు కాపాడుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు విలువైన సూచనలిస్తే స్వీకరిస్తామని చెప్పుకొచ్చారు. ఓటేయకపోవడం ప్రజలదే తప్పు అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. - మిగతా2లో



## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ చర్చలు రీషెడ్యూల్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భారత్,అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి చట్టబద్ధంగా తుది రూపును ఖరారు చేసేందుకు సోమవారం నుంచి ఇరు దేశాల అధికారుల మధ్య జరగాల్సిన చర్చలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు జాతీయ మీడియాలో - మిగతా2లో

### బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్టు

## కిషన్ రెడ్డి ఆగ్రహం

### రామచందర్ రావు అరెస్టును ఖండించిన కిషన్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు అరెస్టు చేశారు . కామారెడ్డి, బాన్సువాడలకు వెళ్లేందుకు ఆయన ప్రయత్నించడంతో తార్నాకలోని ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. రామచందర్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను - మిగతా2లో



## సైబర్ నేరాల పై సంయుక్త సమరం

### ఇన్‌ఫ్లుయెన్సర్లతో జతకట్టిన పోలీసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టడానికి నగర పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, ఇతర సామాజిక కంటెంట్ క్రియేటర్స్‌తో జతకట్టి సైబర్ నేరాలను - మిగతా2లో



## మూసీ ప్రాజెక్ట్ పేరుతో రియల్ ఎస్టేట్ రాజకీయాలు చేస్తున్నారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సీఎం రేవంత్‌రెడ్డి పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలను కాంగ్రెస్ సర్కార్ ఇబ్బందులకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. హైదర్‌షా కోట టిప్పుఖాన్ బ్రిడ్జి సమీపంలో మధుపార్క్ అపార్ట్‌మెంట్ వాసులతో హరీశ్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదర్‌షా కోటలో మూసీ బాధిత కుటుంబాలకు భరోసాగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులు చేపడుతోందని.. - మిగతా2లో



## కామారెడ్డి ఎమ్మెల్యే నివాసం పై దాడి.. తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

### కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆరోపణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డిలో కాటిపల్లి వెంకటరమణా రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తతలు, ఎంపీ ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు తదితర అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రౌడీ రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని - మిగతా2లో



## మార్చిలో పానీ మొబైల్ యాప్

### ఫొటోకు రూ.200 బహుమతి






**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఎవరైనా నీళ్లు వృథా చేస్తుంటే. చూసి ఏమీ చేయలేక నిస్సహాయంగా ఉంటున్నారా.? నీటితో వాహనాలు కడిగేవారి పై ఫిర్యాదు - మిగతా2లో

### లొంగిపోయిన మావోయిస్టు

## అగ్రనేతలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డితోపాటు 16 మంది మావోయిస్టులు లొంగిపోయారు.ఆదివారం ఆసిఫాబాద్ - మిగతా2లో

## జగిత్యాల జిల్లాలో అనుమానాస్పద స్థితిలో కాలువలో శవమై తేలిన బీజేపీ నాయకుడు

### ప్రమాదమా లేక హత్యనా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లిలో బీజేపీ నాయకుడు రమణారెడ్డి అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు - మిగతా2లో





## ములుగు జిల్లాలో అగ్నిప్రమాదం ఒక్కసారిగా మంటలు వ్యాపించి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం స్టోర్ రూమ్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో స్థానికులు అప్రమత్తమయ్యారు. కార్యాలయంలో భద్రపరిచిన - మిగతా2లో

## ఏఐ సదస్సులో ఆ రెండు అవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయి

-మొదటిపేజీ తరువాయి

ఈ సదస్సులో ముఖ్యంగా మన రెండు ఆవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయని తెలిపారు. జంతువుల చికిత్సకు వాటిని ట్రాక్ చేయడానికి 'ఏఐ'ని ఉపయోగించడం, భారత పురాతన గ్రంథాలు, జ్ఞానాన్ని సంరక్షించడానికి ఏఐను ఉపయోగించడం చూసి ప్రపంచ నేతలు ప్రశంసించారని అన్నారు. నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, స్టార్టప్ రంగాలకు చెందిన వారు ఈ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. కృత్రిమ మేధ, అంతరిక్ష పరిశోధన, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ సహా అభివృద్ధి చెందుతోన్న సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తూ భారత్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. మన యువత ఆవిష్కరణలతో దేశ కీర్తిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే శక్తిని కలిగి ఉందని అన్నారు. ఈ సదస్సు ద్వారా మన యువత ప్రతిభను ప్రపంచానికి చూపించగలిగామని అన్నారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్.. చర్చలు రీషెడ్యూల్..

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే . భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌కు సంబంధించి సోమవారం నుంచి మూడు రోజుల పాటు వాషింగ్టన్‌లో ఇరు దేశాల ప్రతినిధులు సమావేశం కావాల్సి ఉంది. అయితే అమెరికా సుప్రీం తీర్పు నేపథ్యంలో ఈ చర్చలు వాయిదా పడ్డాయి. ఇరు దేశాలకు అనుకూలమైన తేదీలలో చర్చలు తిరిగి నిర్వహించనున్నట్టు విదేశాంగ శాఖ పేర్కొంది. అయితే ఈ ప్రకటనను కేంద్ర ప్రభుత్వం ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. చాలా ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. భారత్ మీద కూడా 50 శాతం సుంకాలు విధించారు. అయితే మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరడంతో ఆ సుంకాలు 50 నుంచి 18 శాతానికి తగ్గాయి. అమెరికా సుప్రీంకోర్టులో వ్యతిరేక తీర్పు రావడంతో ఆ సుంకాలు పది శాతానికి దిగి వచ్చాయి. కాగా, సుప్రీం తీర్పుపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తీర్పు వచ్చిన కొన్ని గంటల్లోనే ప్రపంచదేశాలపై సుంకాలను పది శాతానికి తగ్గించిన ట్రంప్.. తాజాగా వాటిని 15 శాతానికి పెంచారు.

## మూసీ ప్రాజెక్ట్ పేరుతో రియల్ ఎస్టేట్ రాజకీయాలు చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులు చేపడుతోందని.. అవసరమైతే కేసీఆర్ ఈ అపార్ట్‌మెంట్‌కు వస్తారని తెలిపారు. ఈ అపార్ట్‌మెంట్‌కు గతంలో కేసీఆర్ మూడుసార్లు వచ్చారని ప్రస్తావించారు. ఆ నివాస భవనం వారికిచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ పేదల బతుకులను కూల్చవద్దని ఆయన హితవు పలికారు. ఈ అపార్ట్‌మెంట్ వారిని కాంగ్రెస్ సర్కార్ ఇబ్బంది పెట్టొద్దని ఈ సందర్భంగా హరీశ్ రావు కోరారు. పేదలకు అండగా ఉండాలని కేసీఆర్ తమను ఇక్కడకు పంపించారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలసీ డాక్యుమెంట్ కోసం కేసీఆర్ ఇక్కడి నుంచే ప్రణాళికలు సిద్ధం చేశారని ప్రస్తావించారు. కేసీఆర్ ఈ అపార్ట్‌మెంట్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారని.. రేవంత్ మాత్రం కూల్చేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా కేసీఆర్ పనిచేశారని చెప్పుకొచ్చారు. మూసీ మురికి పోవాలని బీఆర్ఎస్ ఎప్పుడో పని ప్రారంభించిందన్నారు. రూ.4000 కోట్లతో ఎస్టీపీలను నిర్మించామని తెలిపారు. గోదావరి జలాలు మూసీకి తీసుకురావాలని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుందన్నారు. రేవంత్‌రెడ్డి ఏది చేసినా.. భూముల పంచాయతీ, రియల్ ఎస్టేట్ చేస్తారని ఆరోపించారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే నివాసం పై దాడి.. తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన సంఘటనలు ప్రతి ఒక్కరు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇంటిపైనే దాడులు చేయడం అమానుషమని అన్నారు. ఇక సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆత్మరక్షణ కోసం అడ్డుకుంటే దాడి చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బాన్సువాడలో 70 మందిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. బాన్సువాడలో రాళ్లదాడి చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. మజ్లిస్ పార్టీని కాపాడటానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## ములుగు జిల్లాలో అగ్నిప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్యాలయంలోని స్టోర్ రూమ్ నుంచి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటాన్ని గమనించి స్థానికులు అప్రమత్తమయ్యారు. మంటలు వేగంగా వ్యాపించడంతో కార్యాలయమంతా పొగలు కమ్ముకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉన్న వనరులతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కార్యాలయంలోని పాత వైరింగ్ లేదా విద్యుత్ లోపాల వల్లే మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటన పై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. కాలిపోయిన రికార్డుల వివరాలను సేకరిస్తున్నారు.

# చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

గోదావరి నది జలాల పై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చిద్దామన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేద్దామంటే నిధుల కొరత వచ్చిందని ప్రస్తావించారు. రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే అన్ని నిధులనూ విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు 2001లో రూ.6వేల అంచనాతో మొదలై.. రూ.18,500 కోట్లకు అంచనాలు పెరిగాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం మహా అద్భుతం అన్నారని.. తాము వచ్చినప్పటి నుంచి ఒక్క చుక్క ఎత్తిపోయలేదని చెప్పుకొచ్చారు. అయినా దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి జరిగిందని అన్నారు. ప్రాజెక్టులు, నీళ్లపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలంతా జ్ఞానవంతులమని తాము చెప్పడం లేదని.. మీరు సూచనలు చేస్తే తీసుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేయకుండా ఉపయోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. ఒక్క కాళేశ్వరం పైనే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు.

**కృష్ణా జలాల పై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చాం..**

గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కృష్ణా జలాల తరలింపు అంశంపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు నీళ్లు, నిధులు బాగానే ఉన్నాయని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే.. వివాదాలే ఉండేవి కావని చెప్పుకొచ్చారు. 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే సమస్యే ఉండేది కాదని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. రూ.6 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన దేవాదుల.. ఇవాళ రూ.18 వేల కోట్ల వ్యయానికి చేరిందన్నారు. ప్రాజెక్టుల కోసం భూసేకరణకు నిధుల కొరత ఉందన్నారు. భూ సేకరణ కోసం నిధులు వెతుక్కునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు.

## బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్టు కిషన్ రెడ్డి ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

రామచందర్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. రామచందర్ రావు ను అరెస్టు చేసిన సమయంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రెండు వర్గాల మధ్య ఇటీవల ఘర్షణ జరిగిన నేపథ్యంలో అక్కడకు వెళ్లేందుకు రామచందర్ రావు సిద్ధమయ్యారు. అదే సమయంలో కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ వారు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ అక్కడకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం నుంచి రామచందర్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు, ఆ తర్వాత అరెస్టు చేశారు. రామచందర్ రావు అరెస్టును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బాన్సువాడ, కామారెడ్డిలకు ఆయన వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమని అన్నారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగిందని, ఇది ఆందోళనకరమని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో గెలిచినందుకు కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం సరికాదని అన్నారు.

# సైబర్ నేరాల పై సంయుక్త సమరం

-మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, ఇతర సామాజిక కంటెంట్ క్రియేటర్స్‌తో జతకట్టి సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి సిద్ధమయ్యారు. 'జాగృత్ హైదరాబాద్- సురక్షిత్ హైదరాబాద్' ప్రచారాన్ని వినూత్నంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సామాన్యులకు సైతం సులువుగా అర్థమయ్యే రీతిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. వీటిని హైదరాబాద్ సిటీ పోలీస్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలతో 'కొలాబరేటర్' చేస్తూ లక్షలాది మందికి చేరవేస్తున్నారు.

**నవ్విస్తూనే ఆలోచింపజేస్తున్న వీడియోలు:**

ఇన్‌ఫ్లుయెన్సర్స్ ఇటీవల రూపొందించిన వీడియోలు ఎంతో వైవిధ్యంగా ఉంటున్నాయి. ఒకవైపు వినోదాన్ని పంచుతూనే మరోవైపు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. లాటరీ మోసాలపై కళ్లు తెరిపిస్తూ రూపొందించిన 'దేశీ మామ్ వర్సెస్ స్కామర్ కాన్సెప్ట్'తో రూపొందిన వీడియో ప్రాక్టికల్‌గా ఆలోచింపజేస్తోంది. మీకు రూ.25లక్షల లాటరీ తగిలింది. ప్రాసెసింగ్ ఫీజు కోసం ఓటీపీ చెప్పండి.. అంటూ వచ్చే ఫేక్ కాల్స్‌ని ఓ గృహిణి ఎంత చాకచక్యంగా తిప్పికొట్టిందని ఇందులో చూపించారు. డిజిటల్ అరెస్టు మోసాల గుట్టును మరో వీడియో ద్వారా విప్పారు. సీబీఐ, పోలీస్, ఆర్బీఐ అధికారులమంటూ సైబర్ నేరగాళ్లు నకిలీ యూనిఫామ్స్ ధరించి వీడియో కాల్స్ ద్వారా ఏ విధంగా భయభ్రాంతులకు గురి చేస్తారో కళ్లకు కట్టినట్టు చూపారు. ఫేక్ కాల్స్‌కు భయపడకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ డాట్ జీవోవీ డాట్ ఇన్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

# మార్చిలో పానీ మొబైల్ యాప్

-మొదటిపేజీ తరువాయి

ఇక దిగులు వీడండి. మార్చి మొదటి వారంలో వాటర్ బోర్డు ప్రత్యేకంగా పానీ మొబైల్ యాప్ తీసుకురాబోతుంది. ఇళ్లు, అపార్ట్మెంట్, కాలనీల్లో ఎవరైనా తాగునీటిని వృథా చేస్తుంటే.. మీ మొబైల్‌తో ఒక్క ఫొటో క్లిక్ మనిపించి, దానిని పానీ యాప్‌లో అప్ లోడ్ చేయండి.. రూ.200 బహుమతిగా పొందండని అధికారులు సెలవిస్తున్నారు. అయితే, సాంకేతిక పరిజ్ఞానంతో సంబంధిత నివాసాన్ని గుర్తించి వెంటనే పెనాల్టీ విధిస్తామని చెబుతున్నారు. పెనాల్టీ చెల్లించకపోతే ట్యాంకర్ బుక్ కాకుండా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని పేర్కొంటున్నారు. వందల కిలోమీటర్ల దూరం నుంచి వ్యయ ప్రయాసాల కోర్చి నగరానికి తీసుకొస్తున్న జలాలను నగర వాసులు పెద్దఎత్తున వృథా చేస్తున్నారు. ఒక కిలోలీటర్‌కు రూ.45ల వరకూ ఖర్చు చేసి గృహ కనెక్షన్లకు నెలకు 20కిలోలీటర్ల నీళ్లను ఉచితంగా అందిస్తున్నారు. మరిన్ని అవసరాలకు రూ.10 చొప్పున ఛార్జీ వసూలు చేస్తున్నారు. నీటి సరఫరా ఆర్థికంగా భారమైనప్పటికీ వినియోగదారులకు మేలు చేకూర్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. కాగా నగరంలో చాలామటుకు ఇళ్లు, వాహనాలు కడుగుతూ తాగునీళ్లను వృథా చేస్తుండడాన్ని వాటర్ బోర్డు అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇకపై నీటి వృథాను అరికట్టేందుకు అధికారులతోపాటు పౌరులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. ఇందుకు ప్రత్యేకంగా పానీ యాప్‌ను తీసుకువస్తున్నారు. తాగునీటిని వృథా చేస్తున్న ఫొటో తీసి యాప్‌లో అప్లోడ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లొకేషన్ ఆధారంగా ఇంటిని గుర్తించి వాటర్ బోర్డు అధికారులు జరిమానా విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ట్రయల్ నిర్వహిస్తున్న పానీయాప్‌ను మరో పది రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నారు.

## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు..

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం ఆసిఫాబాద్ అడవుల్లో తెలంగాణ ఎస్ఐబీ ఎదుట వీరంతా లొంగిపోయారు. దేవ్ జీ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కేంద్ర కమిటీ సభ్యుడు, సెక్రెటరీ జనరల్‌గా కొనసాగుతున్నారు. గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంబాల కేశవరావు మరణించారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీకి దేవీజీ సారథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం 'ఆపరేషన్ కగార్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా జన జీవన స్రవంతిలో కలిసి.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలంటూ మావోయిస్టులకు కేంద్రం పిలుపునిచ్చింది. దాంతో పలువురు మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. మరికొంత మంది ఎన్‌కౌంటర్ లో మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. మరికొంత మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోలేదు. మరోవైపు ఆపరేషన్ కగార్ కోసం నిర్దేశించుకున్న సమయం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కోసం వారి ప్రభావిత రాష్ట్రాల్లో భద్రత బలగాలు.. జల్లెడ పడుతున్నాయి. దీంతో మధ్యప్రదేశ్ నుంచి తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలోకి మావోయిస్టుల అగ్రనేతలు దేవ్ జీతోపాటు పలువురి నేతలు ప్రవేశించారంటూ నిఘా వర్గాల నుంచి కేంద్ర భద్రతా బలగాలకు సమాచారం అందింది. దాంతో కర్రెగుట్టలో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించారు. వీరిలో అగ్రనేతలు ఉన్నారంటూ చర్చ జరిగింది. దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల్లో కూబింగ్ నిర్వహించారంటూ ఈ ఎన్‌కౌంటర్ సమయంలో ప్రచారం జరిగింది.

## జగిత్యాల జిల్లాలో అనుమానాస్పద స్థితిలో కాలువలో శవమై తేలిన బీజేపీ నాయకుడు

-మొదటిపేజీ తరువాయి

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు.గతంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా పని చేశారు. మూడు రోజుల క్రితం ఆయనకు సంబంధించి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. రమణారెడ్డి ప్రయాణిస్తున్న బ్రెజ్జా కారు ఎస్సారెస్పీ కాలువలో పడటంతో ఆయన మృతి చెందాడు. ఆయన ఇటీవల క్రిప్టో కరెన్సీతో భారీగా నష్టపోయాడు. మూడు రోజులుగా ఆయన కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ఆయన కారును ఎస్సారెస్పీ కాలువలో గుర్తించి వెలికి తీయగా అందులో రమణారెడ్డి మృతదేహాన్ని ఉంది. ప్రమాదవశాత్తు కారు అందులో పడిందా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన 18వ తేదీ నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారని, దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా ఈ ప్రాంతాన్ని దాటి అతను బయటకు వెళ్లినట్లుగా ఎక్కడా లేదన్నారు. దీంతో ఇదే ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా ఈరోజు ఉదయం కాలువలో పడినట్లు గుర్తించామని అన్నారు. కారును వెలికితీయగా రమణ మృతదేహం లభ్యమైందన్నారు.

# అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి





**- ఎమ్మెల్యే జారె**

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 22

దమ్మపేట మండలం పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్తుపల్లి ప్రముఖ వైద్యశాలలు శ్రీనిధి హాస్పిటల్ మరియు లైఫ్ కేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా అవసరముందని తెలిపారు నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఇటువంటి ఉచిత హెల్త్ క్యాంపులు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యంగా ముందస్తు వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను తొందరగా గుర్తించి చికిత్స పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీనిధి మరియు లైఫ్ కేర్ ఆస్పత్రుల యాజమాన్యాన్ని వైద్యులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు స్థానిక ప్రజా ప్రతినిధులు కూరం అర్జున్ రావు బొల్లికొండ నాగేశ్వరరావు వంకా జానకీరాముడు మోకాళ్ల గురుమూర్తి అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి గస్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 22 ఫిబ్రవరి



లైంగిక వేధింపుల బాధితులకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుంది.లైంగిక వేధింపులకు గురైన మహిళలు, బాలలకు భరోసా సెంటర్ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌ను ఆయన సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించిన అదనపు ఎస్పీ, పోక్సో కేసులు, లైంగిక వేధింపుల బాధితుల రక్షణకు తీసుకుంటున్న చర్యల పై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, మానసిక కౌన్సిలింగ్, న్యాయ సహాయం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. లైంగిక దాడులు, వేధింపులకు గురైన మహిళలు, బాలల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారికి భయాందోళన కలగకుండా ధైర్యం కల్పించాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు ఎప్పటికప్పుడు న్యాయ, వైద్య సహాయం అందించడంతో పాటు మానసిక బలం చేకూర్చాలని, పోక్సో చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, వేధింపులు, అత్యాచారాలు, నిరాదరణకు గురైన మహిళలు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యపరమైన సేవలు, సామాజిక భద్రత, మానసిక ధైర్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. బాధితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఒకే చోట అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.లైంగిక వేధింపులకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు మరింత కఠినంగా ఉన్నాయని, లైంగిక వేధింపులు లేదా దాడులకు పాల్పడిన వారికి కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భరోసా ఎస్ఐ శిరీష, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ శ్వేతతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి : ఆర్. మధుసూదన్ రెడ్డి

**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.**

మణుగూరు, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 22.



మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేసి, లైటింగ్ ఏర్పాటు చేసి,రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళిని నివారించాలని, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని, మరియు సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారిలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు, ఇతర వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగించడం వలన రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని, దీంతో ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయాల పాలవుతున్నారని, ప్రధాన రహదారికి బీటీ వేసి ప్యాచ్ వర్క్ చేయవలసి ఉండగా, రోడ్డు వెంబడి దుబ్బ, యాష్ ,కంకర పోయడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి రోడ్డు మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా సాంబాయి గూడెం గ్రామంలోని విద్యుత్తు, తదితర స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ల గా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వినతి పత్రం అందించిన వెంటనే ప్రజా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆర్ మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా





తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 22

దమ్మపేట మండల కేంద్రంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. పసుమర్తి కృష్ణారావు కుమారుడి వివాహం ఇటీవలే జరగగా నేడు వారి నివాసానికి వెళ్లి నూతన వధువారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం కొత్తపేటలో మాజీ వార్డ్ మెంబర్ సున్నం చిట్టెమ్మ మనవడి పంచల వేడుక మరియు మనవరాలి ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో కొయ్యల అచ్యుత్ రావు, వార్డ్ మెంబర్లు దారా రాము,రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, అబ్దుల్ జిన్నా, గాజుబోయిన యేసుబాబు, యార్లగడ్డ శ్రీను,దారా జనార్ధన్, పసుమర్తి రాంబద్రం, రెడ్డిమల్ల నాగయ్య, బొల్లికొండ ప్రభాకర్, బెక్కం వెంకటేశ్వర రావు,కౌలురి నాగయ్య,బెజవాడ నరసింహం,సోయం రామారావు, పోలయ్య,భూక్యా రాజు తదితరులు ఉన్నారు.


## యథావిధిగా ప్రజావాణి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22, తెలంగాణ పత్రిక



ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చిన్నారి యాత్విక వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.



పినపాక, తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 22.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామంలోని వాగబోయిన చందర్ రావు మనవరాలు, మండారి వెంకటేశ్వర్లు శ్రావణి దంపతుల కుమార్తె చిన్నారి యాత్విక చెవులు కుట్టు వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి యాత్వికకు ఆశీస్సులు అందించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సాంప్రదాయ వేడుకలు కుటుంబ బంధాలను బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం,ఉప్పక సర్పంచ్ మట్ట బాబురావు, ఉప సర్పంచ్ రామ్మోహన్ , జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్ , గంగిరెడ్డి వెంకటరెడ్డి , రంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , లక్ష్మారెడ్డి , గుట్టయ్య , పేరం వెంకటేష్ రావు, ఉప సర్పంచ్ కోడమ్ రామ్మోహన్ రావు , బయ్యారం సర్పంచ్ సందీప్ రెడ్డి , వెంకట్రావు పేట సర్పంచ్ సుతారి సింధుజ , ఉపసర్పంచ్ మాటూరు రవీందర్ , అచ్చ నవీన్ , స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



పినపాక, తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 22.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని దీనిలో భాగంగా పోతిరెడ్డిపల్లి క్రింది గుంపు వాగుపై సుమారు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనుల పురోగతిని స్వయంగా వీక్షించి, నిర్మాణ నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే స్థానిక గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## మున్సిపల్ నూతన పాలకవర్గం పారిశుద్ధ్య పనులకు శ్రీకారం.

**- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు**



కోదాడ : ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)

పారిశుద్ధ్యంలో కోదాడ పట్టణాన్ని అగ్రస్థానంలో నిలుపుతామని కోదాడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు అన్నారు. ఆదివారం పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో దోమల నివారణకు ట్రాక్టర్ ట్యాంకర్ ల ద్వారా నివారణ మందును పిచికారి చేయించారు. పట్టణ పారిశుధ్యానికి ప్రధాన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో పట్టణంలో పారిశుద్ధ్యం తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రధాన సమస్యలు డ్రైనేజీలు సిసి రోడ్లు విద్యుత్తు మంచినీరు దోమల,కుక్కల,కోతుల బెడద నివారణకు చర్యలు ప్రారంభిస్తు న్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలు పారిశుధ్యం కి సహకరించాలన్నారు. ఇండ్లలో చెత్తా చెదారం వీధుల్లో వేయకుండా తమ మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఎక్కడైనా సిబ్బంది గైర్హాజరైతే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. రానున్న వేసవిలో నీటిని ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 5000-/రూపాయల ఆర్ధిక సాయం.

- బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన డా.అంజి యాదవ్

అనంతగిరి : ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక)

అనారోగ్యంతో మృతి చెందిన అనంతగిరి మండల గ్రామ కొంద్రు కోటయ్య కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్. అంజి యాదవ్ 5000-/ రూపాయలను సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లె బోయిన వెంకటేష్ బాబు చేతుల మీదుగా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నకరికంటి సుందర్ రావు, కొంద్రు గోపయ్య, మారుతి కొండయ్య, హార్జన్ రావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలు.

- భయాందోళనలకు గురవుతున్న స్థానిక ప్రజలు.



హుజురాబాద్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలను చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల నుండి స్థానిక వ్యక్తి సహాయంతో వేరే జిల్లాల నుండి కోయ పూజారులను, ముస్లిం గురువులను, తీసుకొచ్చి వారం రోజుల నుండి తవ్వకాలను స్థానిక మహబూబ్ అలీ పట్టా భూమిలో అక్రమంగా గుప్త నిధుల కోసం శనివారం రోజున అర్ధరాత్రి తవ్వుతుండగా ఏమో శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికంగా ఉండే ప్రజలు వచ్చేసరికి ఆ భూమిలో మంటలు పెట్టినట్టు వ్యక్తులు గమనించి వారి దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో తవ్వకాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి ఘటనలో ఈ ప్రాంతంలో ఏనాడు జరగలేదు. గుప్త నిధుల కోసం వచ్చిన పూజాలను చూసి వారు చేసిన పూజలను చూసి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మాజీ ప్రజాప్రతినిధిపై వేరే జిల్లా నుండి ఇక్కడికి వచ్చి తవ్వకాలు చేపట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కట్టుకొన్నవాడే కాళయముడు అయ్యాడు

చేగుంట ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక )



చేగుంట పట్టణ గ్రామములోని వెంకటేశ్వర గుడి సమీపంలో గల ఉప్పరి వరలక్ష్మి భర్త త్రిమూర్తులు వయసు 33 సంవత్సరములు కులము ఉప్పరి, వృత్తి ప్రైవేట్ జాబు, కి 2015 లో నెల్లూరు జిల్లాకు చెందిన త్రిమూర్తులతో వివాహం జరిగినది అప్పటినుండి త్రిమూర్తులు ఇల్లరికంగా వచ్చి చేగుంట లోనే ఉంటూ జీవిస్తున్నారు వీరికి ఒక కొడుకు సంతానము కలదు,నిన్న మధ్య రాత్రి మృతురాలు తన ఇంట్లో పడుకుని ఉండగా మృతురాలి భర్త త్రిమూర్తులు పారతో మృతురానితలపై కొట్టి చంపి ఆమె మెడలో గల పుస్తెలతాడు మరియు సెల్ ఫోను ఇంట్లో గల డబ్బులు తీసుకొని పారిపోయి నాడు ఇట్టి విషయములో మృతురాలి అక్క అయినా ఉప్పరి సంతోషిని భర్త సాయిబాబా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించి నైనది.

## ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 22 (:తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డులో డాక్టర్ కేవీ రావు గ్యాపాకర్థం కామన్ నిర్మాణం శంకుస్థాపన చేసిన తదుపరి 22 వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప - రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు. ముందుగా 22వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు ఎమ్మెల్యే విజయరమణా రావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ మరియు కౌన్సిలర్లు శ్రీకాంత్,కొమ్ము సుధాకర్,అమ్రేశ్, కమల్, గుజ్జుల కుమార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఆడ బిడ్డ పెళ్లికి దశరథ్ నాయక్ సహాయం

- రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 22



కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన మూణావత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల వివాహానికి 21,000 వేల రూపాయలు మరియు పట్టుచీరను రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ సహాయం అందించారు,మూడవత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల వివాహానికి హాజరై ఇట్టి సహాయాన్ని అందించడం జరిగింది. అలాగే గానుగుమల్ల తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ సేవ్య నాయక్ 20,000 వేల రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా శారద కిషన్ దంపతులు మాట్లాడుతూ తమ ఆడబిడ్డ మంజుల పెండ్లికి పెద్దన్నల పెద్ద మనసుతో సహాయం చేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అలాగే స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కడ్తాల్ మండలంలో ఏ నిరుపేద ఆడబిడ్డకు పెళ్లి చేయాలన్న అట్టి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉండి ఆర్థిక సహాయం చేస్తుందని ఈ రోజు గనుగు మల్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన మునావత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల పెళ్ళికి తమ చారిటబుల్ ట్రస్ట్ తరఫున 21 వేల రూపాయలను అలాగే పట్టుచీరను ఇవ్వడం జరిగిందని స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ 20వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని మొత్తం 41 వేల రూపాయలను ఒక పట్టు చీరను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శీను నాయక్,చాంది ,లక్ష్మణ్ నాయక్ ,మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు ,నాయకులు సక్రు, మునేష్, హరి, రాకేష్, మహేష్ నాయకులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15% నిధులు కేటాయించాలి

- ప్రభుత్వం విద్య ను బలోపేతం చేయడానికి విద్య బడ్జెట్ నిధులు పెంచాలి
- పేద,మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి
-బడుగుల సైదులు సామాజిక ఆర్థిక విశ్లేషకులు కోదాడ

కోదాడ : ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)



తెలంగాణలో ప్రభుత్వ విద్యను పునర్జీవింప చేయడానికి రాష్ట్ర బడ్జెట్ 2026 -27లో విద్యకు 15% నిధులు కేటాయించాలని సామాజిక ఆర్థిక విశ్లేషకులు బడుగుల సైదులు ఆదివారం నాడు పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు, రాష్ట్ర కే బినెట్ మంత్రులు సమావేశంలో విద్యా బడ్జెట్ నిధుల పెంచడం పైన దృష్టి పెట్టాలన్నారు. విద్యకు కేటాయించే బడ్జెట్ విషయంలో తెలంగాణ దేశంలోనే అట్టడుగు స్థానంలో ఉంటున్నది. 2014 -15లో 10.89 శాతంగా ఉన్న విద్యా బడ్జెట్ 2024 -25 నాటికి 7.5 శాతానికి పడిపోయింది. ఇది కొఠారి కమిషన్ సూచించిన 20%, జాతీయ సగటు 15%తో పోలిస్తే చాలా తక్కువ. బడ్జెట్ తగ్గిన కొద్ది ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, ఉపాధ్యాయ నియామకాలు ,విద్య నాణ్యత ప్రభావితం అవుతాయి. విద్యా ప్రాధాన్యతను గుర్తించిన పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలను నాణ్యమైన విద్య కోసమని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించడం వల్ల తల్లిదండ్రులకు అధిక ఫీజులతో విద్యాబారం పెరుగుతున్నది. బాలలందరికీ సమానమైన నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను అందించడానికి, విద్యా బడ్జెట్ పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ నిధులతో కూడిన సమాన, నాణ్యమైన సారత్రిక విద్య ద్వారా మాత్రమే సమాజంలో అసమానతలను తగ్గించగలుగుతాము, అరకొర నిధులతో ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసినప్పుడు లేదా ప్రైవేటీకరించి నప్పుడు అసమానతలు పెరుగుతాయి. పేద మధ్యతరగతి కుటుంబాల పై విద్యా ఖర్చుల భారం పెరుగుతుంది. రాష్ట్రంలో ఇప్పటికే అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులు సదుపాయాలు పూర్తి చేయడానికి, పెండింగ్ బిల్లులు చెల్లింపులు , రియంబర్స్మెంట్ బకాయిలు ,మిస్ చార్జీలు పెంపకం, రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల ఏర్పాటు ,నియోజకవర్గస్థాయిలో అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ల ఏర్పాటు తోపాటు, 2047 రైజింగ్ తెలంగాణ లక్ష్యసాధన విద్యా బడ్జెట్ పెంపుదల తోటే సాధ్యం. తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి, సమాజంలో అంతరాలు లేకుండా అందరికీ సమానమైన నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించడానికి రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు.

# సమస్యలతోనే దుబ్బాక బస్టాండ్..






- రూ.3 కోట్లతో నిర్మించినా... నిఘా నేత్రాలు ఎందుకు పెట్టలేదు..?
- సదుపాయాలు అంతంత మాత్రమే..!?
- డిపోకు ఇంచార్జ్ మేనేజరే దిక్కు... పర్మినెంట్ మేనేజర్ కెటాయించరా..?

దుబ్బాక, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):

గత ప్రభుత్వ హాయంలో సిద్దిపేట జిల్లా దుబ్బాకలో రూ. 3 కోట్లతో బస్టాండును పునర్నిర్మాణం చేశారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి అనుకుంటే పొరపాటే... నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే బస్టాండ్ పరిసరాల్లో కనీసం నిఘా... నేత్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిపోయే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ నిర్వహణ తీరుపై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం...

**సమస్యలతో స్వాగతం పలుకుతూ...!**

పూర్తి అధ్వాన్నమై శిథిలావస్థలో ఉన్నటువంటి దుబ్బాక బస్టాండ్ ను తొలగించి గత ప్రభుత్వ పరిపాలనలో 2021జులై 28న బస్ స్టాండ్ రూ.3 కోట్ల నిధులతో నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయి బస్టాండ్ ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా... నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమైనారనే చెప్పాలి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటున్నప్పటికీ సమస్యలతో స్వాగతం పలుకుతుందని చెప్పాలి. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాలు పెట్టే వారికి కనీస భద్రత లేని పరిస్థితి దాపురించింది.

**అధికారుల నిర్లక్ష్యయమేనా.!?**

ఏమాత్రం భద్రతలేని దుబ్బాక బస్ స్టాండ్ ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా... గతంలో పెట్రోల్ దొంగతనం, ఎన్నో రోజులుగా బస్ స్టాండ్ లో మరుగుదొడ్ల సంబంధించి ట్యాప్ పాడై పోవడంతో, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇవన్ని జరుగుతున్నా కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టి నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూడాలి...మరి...!?

**డిపోకు యేండ్లుగా... ఇన్చార్జ్ మేనేజరేనా!?**

దుబ్బాకలో బస్ డిపో ఏర్పాటు అయి సంవత్సరాలు గడుస్తున్నా..ఈ డిపో పూర్తి స్థాయి మేనేజర్ ను నోచుకోకపోవడంతో, మేనేజర్ కావాలంటే సిద్దిపేటకు వెళ్ళవలసిన పరిస్థి నెలకొన్నది. అలా ఇన్చార్జ్ మేనేజర్ తోనే డిపోను నడిపిస్తున్న అధికారులు.


**ఎమ్మెల్యే, ఎంపీ చొరవ చూపేనా...!**

దుబ్బాక బస్ స్టాండ్ లో ఉన్న సమస్యలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఇంఛార్జి మంత్రి దృష్టి పెట్టి ప్రయాణికుల సమస్యలు తీర్చుతారా? అని ఎదురుచూస్తున్న ప్రయాణికులు... మరి ప్రయాణికుల సమస్య తీరుతుందా అని వేచి చూడాలి..!?

## కోడ్ ముగిసినా ముసుగు తొలగదా

దుబ్బాక, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):

ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల కోడ్ కూసీ..ముగిసింది. ఎన్నికల కోడు రావడంతో అధికారులు శిలాఫలకాలకు ముసుగు వెయ్యడం, రాజకీయ పార్టీలకు సంబంధించి వాల్ రైటింగ్స్ లేకుండా చేస్తారు. కోడు ముగిసి రోజులు గడుస్తున్నా... ముసుగులు తొలగించకుండా దర్శనం ఇచ్చిన శిలాఫలుకలు దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద, బైపాస్ రోడ్డులో దర్శనం ఇచ్చాయి. అధికారులు మాత్రం నిద్రలో ఉన్నారనే తెలుస్తోంది.



# సురభి మెడికల్ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్య!

**- విద్యార్థినికి తల్లిదండ్రులు లేరు.!**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లాలోని సురభి హాస్పిటల్లో విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపింది. ఈ కళాశాలలో ఇప్పటికే పలు విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి పరిధిలోని సురభి మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శ్రీజ ఆత్మహత్యకు పాల్పడింది. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు పెద్దపెల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం మేడిపెల్లి గ్రామానికి చెందినది. సురభి మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. హాస్టల్ గదిలో అనుమానాస్పద స్థితిలో మృతదేహం కనిపించడంతో సహ విద్యార్థులు కాలేజీ యాజమాన్యానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అమ్మాయికి తల్లిదండ్రులు లేరు మేనమామ మాత్రంపై చదువుల కొరకు సురభి మెడికల్ కాలేజీ నందు చేర్పించినట్లు చెప్పారు. ఆత్మహత్య చేసుకోవడానికి పూర్తి బాధ్యత సురభి మెడికల్ కాలేజీ వారిదే అని బంధువులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదు. వ్యక్తిగత కారణాలా? లేక చదువుల ఒత్తిడా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో విద్యార్థి వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి దుర్మార్గం

**- కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్**

**కామారెడ్డి, ఫిబ్రవరి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ట్విటర్ వేదికగా ఆయన కామారెడ్డి ఘటన పై స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు సంధించారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి క్యాంపు కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇదేనా మీ ప్రజా పాలనా? అని ప్రశ్నించారు. వాదనలకు రాళ్లు, దాడులతో సమాధానం ఇస్తున్నారా? అని నిలదీశారు.

**రాజకీయ హింసను కాపాడొద్దు**

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండింటినీ ఓడించగల ఏకైక పార్టీ బీజేపీ అయితే, ఇలాంటి ప్రతీకార రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కార్యాలయం కూడా సురక్షితంగా లేకపోతే, తెలంగాణలో సామాన్యుడి పరిస్థితి ఏమిటన్నారు. ముఖ్యమంత్రి కూడా అయిన హోంమంత్రి ఏం చేస్తున్నారని, రాష్ట్రంలో నిఘా బృందాలు ఏం ట్రాక్ చేస్తున్నాయని నిలదీశారు. ఎన్నికైన ప్రతినిధికి రక్షణ లభించకపోతే, ఎవరు చేస్తారన్నారు. ఏ ప్రభుత్వానికైనా శాంతిభద్రతలు కాపాడటం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు.



రాజకీయ హింసను కాపాడటం ఆపాలని ప్రభుత్వానికి హితవు పలికారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అరెస్ట్

**కామారెడ్డి ,ఫిబ్రవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావును పోలీసులు అరెస్ట్ చేశారు.కామారెడ్డి , బాన్సువాడ వెళ్లడానికి ఆయన యత్నించగా అనుమతి లేదని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, కాంగ్రెస్ నాయకుల మధ్య సవాళ్లతో రాజకీయం వేడెక్కిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేకు మద్దతుగా శనివారం పలువురు బీజేపీ నాయకులు కామారెడ్డి వస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే బాన్సువాడలో ఓ దుకాణంలో పాఠశాల విషయం రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. దీంతో కామారెడ్డితో పాటు బాన్సువాడ వెళ్లడానికి రాంచందర్రావు ఆదివారం యత్నించారు. చలో కామారెడ్డికి బీజేపీ పిలుపునివ్వడంతో పోలీసులు ఉదయం నుంచే రాంచందర్రావు ఇంటి వద్ద భారీగా మోహరించారు. మరోవైపు బీజేపీ కార్యకర్తలు సైతం పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో కామారెడ్డికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు అన్నారు. అయినా ఆయన బయలుదేరడంతో అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. అనంతరం ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. కామారెడ్డిలో హైటెన్షన్ కొనసాగుతోంది. పట్టణంలో భారీగా పోలీసులు మోహరించారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. బీజేపీ



నాయకులు రాకుండా చర్యలు చేపట్టారు. ముఖ్య నేతల ఇళ్ల దగ్గర పోలీసులు మహోరించారు. ఎమ్మెల్యే కాటేపల్లి రమణారెడ్డి ఇంటి దగ్గర ఏఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. బీజేపీ అధ్యక్షుడు రాంచందర్రావు అరెస్ట్ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. దాడి చేసిన వారిపై చర్య తీసుకునే బదులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రతిపక్ష నాయకుడిని నిర్బంధించడం తగదన్నారు.

# కామారెడ్డికి వెళ్లే అన్ని రూట్లలో చెక్ పోస్టులు

**- రాజాసింగ్ అరెస్ట్ చేసిన పోలీసులు**

**కామారెడ్డి ,ఫిబ్రవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా పరిషత్)**

కామారెడ్డి ఉద్రిక్తతలు ఇంకా చల్లారలేదు. అక్కడ టెన్షన్ పరిస్థితి కొనసాగుతూనే ఉంది. రాష్ట్ర బీజేపీ నాయకత్వం కామారెడ్డి వెళ్లేందుకు పిలుపునివ్వడంతో అన్ని రూట్లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు పోలీసులు. అదే విధంగా శాంతి భద్రతల దృష్ట్యా ముఖ్యనేతలను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో బాన్సువాడ వెళ్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ నుమెదక్ జిల్లా పెద్ద శంకరంపేట పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు హైదరాబాద్ తార్నాక నుంచి కామారెడ్డికి బయలు దేరిన బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ను అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో తార్నాకలో ఆయన ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అరెస్టుకు నిరసనగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు బీజేపీ కార్యకర్తలు. కామారెడ్డిలో శనివారం (ఫిబ్రవరి 21) చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి పరిసరాల్లో పోలీసుల ఆంక్షలు విధించారు. ఆదివారం బీజేపీ బృందం పర్యటన ఉన్న క్రమంలో అప్రమత్తమైన పోలీసులు పలువురిని హౌస్ అరెస్టు చేశారు. ఎక్కడికక్కడ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ గా పోలీసుల మోహరించారు. ఎమ్మెల్యే రమణారెడ్డి క్యాంపు కార్యాలయంతో పాటు, షబ్బీర్ అలీ ఇంటి వద్ద భారీగా పోలీసుల మోహరించారు. కాలేజీ భూముల కబ్జా ఆరోపణలతో మొదలైన లొల్లి కామారెడ్డియిలో టెన్షన్ వాతావరణాన్ని సృష్టించింది. బీజేపీ, కాంగ్రెస్ నేతల బహిరంగ చర్చల సవాళ్లు, ప్రతి సవాళ్లతో దద్ధరిల్లుతోంది. ప్రభుత్వ డిగ్రీ



కళాశాల భూములు, శిశు మందిర్ పాఠశాల, అరోరా కాలేజీ భూముల కబ్జా విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు నడుస్తున్న క్రమంలో రాష్ట్రస్థాయి బిజెపి నేతలు ఎమ్మెల్యేలు కామారెడ్డి రావడానికి ప్రయత్నించగా పోలీసులు ఎక్కడికి అక్కడ చేసి కామారెడ్డిలో ఉద్రిక్తత ను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# చైన్ స్నాచింగ్బైక్ పై నుంచి కింద పడిన భార్యాభర్తలు

**కామారెడ్డి, ఫిబ్రవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

భార్యాభర్తలు బైక్ పై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన చైన్ స్నాచర్లు భార్య మెడలో నుంచి పుస్తెలతాడు లాగడంతో బండి స్లిప్ పైఅయి భార్యాభర్తలు కింద పడడంతో గాయాల పాలయ్యారు. భార్యాభర్తలు బైక్ పై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన చైన్ స్నాచర్లు భార్య మెడలో నుంచి పుస్తెలతాడు లాగడంతో స్కిడ్ అయి భార్యాభర్తలు కింద పడడంతో గాయాల పాలయ్యారు. దీంతో చైన్ ను లాక్కుని దొంగలు పరారయ్యారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కమ్మరి శ్రీనివాస్ తన భార్య అనంతలక్ష్మి కలిసి గాంధారి మండలం జువ్వాడి గ్రామానికి బైకుపై వెళ్తున్నారు.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలో గుర్తు తెలియని దుండగులు బైకుపై వచ్చి అనంతలక్ష్మి మెడలో నుంచి పుస్తెల తాడు లాగారు. దీంతో బైక్ స్కిడ్ అయి భార్యాభర్తలు ఇద్దరు కింద పడగా శ్రీనివాస్ ముఖానికి గాయాలయ్యాయి. పుస్తెల తాడు లాక్కుని దుండగులు పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారణ జరుపు తున్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**- ఎంఢ్ర చందన్ డిమాండ్**

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక**



రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులకు అందాల్సిన ఆర్థిక సాయాన్ని సమయానికి విడుదల చేయడం లేదని ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎంఢ్ర చందన్ ఆరోపించారు. పేరు మార్పు చేసినప్పటికీ రైతులకు లబ్ధి చేకూరేలా చర్యలు కనిపించడం లేదన్నారు.రైతు భరోసా నిధులు అందకపోవడంతో విత్తనాలు, ఎరువుల కొనుగోలులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగు ఖర్చులు పెరిగిన ఈ సమయంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల రైతులు అప్పులపాలు అవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. యూరియా ఎరువు కొరత కూడా రైతులకు భారంగా మారిందని పేర్కొన్నారు. దుకాణాల్లో సరిపడా యూరియా అందుబాటులో లేక రైతులు పలుమార్లు తిరగాల్సి వస్తోందని తెలిపారు. యాప్‌లో స్టాక్ ఉందని చూపించినప్పటికీ వాస్తవంగా ఎరువు లభ్యం కాకపోవడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి, సరిపడా యూరియా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వ్యవసాయ రంగానికి భరోసా కల్పించాలని కోరారు.

## నిజామాబాద్ మేయర్ దంపతుల కు ఘన సన్మానం




**కామారెడ్డి ,ఫిబ్రవరి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

నిజామాబాద్ నగర మేయర్‌గా ఎన్నికైన కూరగాయల ఉమారాణి రమేష్ దంపతులను రామేశ్వర పల్లి వనదుర్గ పెద్దమ్మ ఆలయంలో ఘనంగా సన్మానించారు. మేయర్ కుటుంబీకులకు రామేశ్వర్ పల్లి, భిక్కనూరు, రాజంపేట లలో బంధువులు ఉన్న దృశ్య ఈ ప్రాంతాలను మర్చిపోమని ఈ సందర్భంగా మేయర్ దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్, ముదిరాజ్ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గజ్జల బిక్షపతి, కామారెడ్డి బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు అతిమాముల శ్రీధర్, రామేశ్వర్ పల్లి ఉప సర్పంచ్ వినోద్, రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి, ఫిబ్రవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

హైదరాబాదులో హై వన్ కన్వీన్షన్లో ఆదివారం జరిగిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి కుమారుని వివాహంలో కర్ణాటక మునిసిపల్ మంత్రి వర్యులు రహీమ్ ఖాన్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## బైక్ పై నుంచి పడి యువకుడికి తీవ్ర గాయాలు



**సంగారెడ్డి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా కంది మండలం కాసిపూర్ ఆర్టీవో ఆఫీస్ సమీపంలో మధ్యాహ్నం నగేష్ (50) అనే వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో కాలుకు తీవ్ర గాయం అయింది. అధిక రక్తస్రావం కావడంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి, పైలెట్ నరేష్ లు ప్రథమ చికిత్స చేసి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి సాయం చేసిన 108 సిబ్బందిని క్షతగాత్రుని కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.

## నూతన రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్..



పటాన్చెరు నియోజకవర్గ ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివ పంచాయతం రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణాలకు ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. పటాన్చెరు నియోజక వర్గంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగా రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్, కృష్ణ, రాములు, గోపాల్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు.

## దుర అహంకారంతో రెండు నెలల పసికందును కిరాతకంగా చంపిన రెడ్డి కులస్తులు

- రజకుల పై దాడి చేసిన పెత్తందారులపై అత్య నేరం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి......
- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్

పరకాల గీసుకొండ ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక



రజకుల పై దాడి చేసిన పెత్తందారుల పై హత్య నేరం కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలి. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామంలో మూడు రోజుల కిందట 18 -2-26 తేదీన శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, రజక కుటుంబం ,స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని,గ్రామ సర్పంచి అగ్రకుల పెత్తందారులు, రజకులను దుర్భాషలాడుతూ, విచక్షణ రహితంగా రజకులపై దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించడం, రెండు నెలలు నిండిన పసిపాపన్ని నిర్దాక్షణంగా, కిరాతకంగా తన్ని, పాపని చంపడం దురహంకారం అని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోనీ అభిషేక్ మండిపడ్డారు.

## గంజాయి తరలిస్తూ వ్యక్తి అరెస్ట్



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పటాన్ చెరు బస్ స్టాండ్ సమీపంలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఎస్ఐ విజయకుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారండ తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా ఓబులాపురం గ్రామానికి చెందిన 61 ఏళ్ల వ్యక్తి మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి బస్‌లో తరలిస్తూ వస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి సుమారు 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో మరొకరిని గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది.

# సిరిమల్లె జయేందర్ స్వామికి రాష్ట్ర స్థాయి బాధ్యత

- అయ్యప్ప స్వామి సేవార్తి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జయేందర్ ఎంపిక.
- జమ్మికుంటకు దక్కిన గౌరవం.

హుజురాబాద్ ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక సేవకులు సుదీర్ఘ కాలంగా అయ్యప్ప స్వామి సేవలో తరిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక సేవకులు, జమ్మికుంట అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ స్వామికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది.హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో, 'తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్తి ఐక్యవేదిక' రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జయేందర్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు వాకిటి భాస్కరరావు నేతృత్వంలోని నూతన కార్యవర్గంలో జయేందర్ స్వామికి ఈ కీలక బాధ్యత అప్పగించడంపై జిల్లావ్యాప్తంగా అయ్యప్ప భక్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, భక్తులు జయేందర్ స్వామిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జయేందర్ స్వామి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్త అయ్యప్ప ఆలయాలను ఒకే వేదికపైకి తీసుకురావడం. దీక్షాధారుల కోసం ప్రత్యేక అన్నదానాలు, వైద్య శిబిరాలు నిర్వహించడం.యువతకు ధార్మిక అవగాహన కల్పిస్తూ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయడం. తన ఎంపికపై జయేందర్ స్వామి స్పందిస్తూ.. ఇది వ్యక్తిగత గౌరవం కంటే జమ్మికుంట పట్టణానికి దక్కిన గౌరవమని, భక్తుల ఆశీస్సులతో సేవను మరింత విస్తృతం చేస్తానని పేర్కొన్నారు.జమ్మికుంటలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఏ రాజేంద్రప్రసాద్, సామల ప్రతాపరెడ్డి, ఇమ్మడి భాస్కర్, దామోదర్, వెంకటరెడ్డి, మురళి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కారు దహనం కేసులో ఇరువురి అరెస్ట్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, ఫిబ్రవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడి కారుకు బీజేపీ కార్యకర్తలు నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్పీ రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంప్ కార్యాలయం వద్దకారు దహనం చేసిన ఘటనలో మిగితా వారి గురించి గాలిస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడి కారుకు బీజేపీ కార్యకర్తలు నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన పై పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్పీ రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. కారు దహనం చేసిన ఘటనలో మిగితా వారి గురించి గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా క్యాంప్ కార్యాలయం వద్దకు వచ్చిన పోసానిపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గిరెడ్డి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్రమత్తమైన పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అనంతరం మహేందర్ రెడ్డి కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. కారుకు నిప్పు పెట్టగా పోలీసులు మంటలను ఆర్పివేశారు.

ఉదయం నుంచి ఉద్రిక్తత

కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ కళాశాల భూముల విషయంలో శనివారం ఉదయం నుంచి ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే కేవీఆర్, ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు ఐరేని సందీప్ ఇరువురు స్థానిక శిశుమందిర్కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. కళాశాల ఆస్తుల విషయంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంపరిస్థితి చేయిదాటే పరిస్థితి అరకు తప్పే అవకాశం ఉంది పేరుక్కుంటున్నారు.

## మున్నూరు కాపు సంఘం సేవా కార్యక్రమాల్లో ముందుండాలి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 22, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం శ్రీ సత్య సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమం మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు అధ్యక్షతన జరిగింది. మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌తో పాటు మున్నూరు కాపు సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు దండాబత్తుల ఆదిలక్ష్మి, కట్టా సింధుజ, కొట్టే నాగసునీత, అట్టం రమ్య (పోకల), చిన్నంశెట్టి శ్రీను, తిరుమలశెట్టి వెంకన్నబాబులను, మరియు కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ప్రజా సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను సత్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు నిర్ణయించారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయాలు వెలుగునిచ్చాయి





- విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి
- విద్యార్థులకు 10 జిపిఏ సాధించేందుకు క్రుషి చేయలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):

గ్రామీణ, వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, చదువుకు దూరమైన ఎంతోమంది జీవితాల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు వెలుగులు నింపుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ వెల్దుర్తి మండలం లో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్లోని నిత్యావసర సరుకులను, స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని. నిత్యావసర సరకులను సరఫరా చేసే ఏజెన్సీ వారు నాణ్యమైన వస్తువులను మాత్రమే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి





**– పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రైడ్ పార్క్ కాలనీ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సంస్కరణలలో భాగంగా ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం కావడం జరిగిందని తెలిపారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు కేటాయించాలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన జనాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, ఉపేందర్ రెడ్డి, గోపాల్, తలారి రాములు, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**– వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని**
**– మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక):

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఆదివారం కలెక్టర్ వెల్దుర్తి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు రిజిస్టర్లు పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బీపి షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతి నెలా ఉచితంగా మందులను పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని వారికి తెలియజేయాలన్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని వారికి తెలియజేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంఘ ఎన్నికల్లో వరంగల్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవుల ప్రాతినిధ్యం

నర్సంపేట ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక



ఫిర్జాదిగూడ, ఉప్పల్ పరిధి సికింద్రాబాద్ ఎకరా స్థలములో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి చాత్తాద శ్రీవైష్ణవ సంగం ఎన్నికలు సాధారణ వాతావరణం మధ్య సాగింది, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి నుండి వరంగల్ హనంకొండ జిల్లాల మరియు అసెంబ్లీ నియోజక వర్గ పరిధి ఒటరు బంధువులు పాల్గొన్నారు, వరంగల్ జిల్లా ప్రాతినిత్యంగా బంధువులు ఒట్లు వినియోగిశీచుకోని రాబోయే రాష్ట్ర పరిపాలన వ్యవస్థలో అభివృద్ధి కై పలు కీలక మార్పులు చేర్పులు ఉంటాయని సంగ భవనం శ్రీ రంగనాధ పురం ఆలయ నిర్మాణం కోసం రాష్ట్ర బంధువులు జిల్లాల వారు ముందుకు రావాలని వరంగల్ జిల్లా కుల సంగం సభ్యులు ముక్త కంఠంతో చేప్పారు, ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా బాధ్యులు అధ్యక్షులు తిరుణహరి. చందర్, గౌరవాధ్యక్షులు.రామానుజం. జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి దాస్యం. రూపావతి, నర్సంపేట నుండి కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు దాస్యం.శ్రీనివాస స్వామి, మహిళ ఉపాధ్యక్షులు గోవిందం.పద్మావతి, రవి దాస్యం సంయుక్త కార్యదర్శి, వరయోగుల వేణుమాధవ్ సంప్రదాయ కార్య దర్శి దాస్యం.నారాయణ స్వామి కోశాధికారి గా ఏడుగురు సభ్యులు కార్యవర్గం ఇతర సభ్యులు జగన్నాధం వేణు, దాస్యం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొని వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్న పేట, వరంగల్ సిటీ పరిధి కుల సంగం అభివృద్ధి జిల్లా కార్యవర్గ జాబితా ఎన్నికల అధికారి విద్యాసాగర్ గార్కి అందజేయడం జరిగింది, పాల్గొన్న అందరూ ఓటు వినియోగిచుకున్నామని తెలిపారు, అట్లాగే బరిలో ఉన్న రాష్ట్ర ఎన్నికలకి గాను అధ్యక్ష వారి కమిటీ బృందం హైదరాబాద్ వాస్తవ్యులు అశ్వాపురం. వేణుమాధవ్ ప్యానల్ నిలుచొగా ప్రత్యర్థి మాచవరం.వెంకటేశ్వర్లు ప్యానల్ బరిలో దిగిన క్రమంలో ఒక్కరోజే ప్రచారం చేసే పరిస్థితి అనుకూలం లేనందను మాచవరం వెంకటేశ్వర్లు వారి యొక్క ప్యానల్ ఓటింగ్ లో పాల్గొనక పోవడం మీడియా వర్గాల బంధు వర్గాల మధ్య చర్చనీయాంశం అయినధి..

# అంగరంగ వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం






చండూరు, ఫిబ్రవరి 22 (వుదయం విలేఖరి)

చండూరులోని శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో 77వ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనం, అంకురార్పణ, మంటపారాధన, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం 50 జతల ఎద్దుల శకటంపై చేనేత మగ్గం ఏర్పాటు చేసి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు నేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపులో భక్తులు భారీగా పాల్గొన్నారు. సాయంత్రం హోమం, బలిహరణ, భేరిపూజలు నిర్వహించారు. దేవాలయం ముందు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపంలో జరిగిన కళ్యాణం కన్నుల పండుగగా మారింది. 24న గాయత్రీ యజ్ఞం, అన్నప్రసాద వితరణ, 25న రథోత్సవం, 26న అగ్నిగుండాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలను చెరువెల్లి హరికృష్ణ శర్మ, ప్రవీణ్ శర్మ, అజయ్ శర్మ, ఆలయ పూజారి గుర్రం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, పద్మశాలి సంఘం గుర్రం బుక్షమయ్య, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, ట్రస్టు చైర్మన్ కోమటి వీరేశం, గౌరవ అధ్యక్షులు పులిపాడు ప్రసన్న మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి త్వరలోనే రూ.20,737 కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు పనులు

సంగారెడ్డి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. సంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ నుంచి యాదాద్రి జిల్లా తంగడపల్లి వరకు 161.5 కిలో మీటర్ల మీరా ఆరు వరుసల గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ ఏది కదా దీనిని నిర్మించనున్నారు. ఈ రాధా కి ఎన్ హెచ్ 161 నామకరణం చేస్తూ రూ. 20.737 కోట్లు కేటాయించారు. త్వరలోనే పనులు ప్రారంభం కానుక అధికారులు తెలిపారు. సంగారెడ్డి చౌరస్తాలో మాత్రం నేషనల్ హైవే 165 పనులు సెరవేగంగా నడుస్తున్నాయి కాబట్టి త్రిబుల్ ఆర్ పనులు కూడా శరవేగంగా నడిచే సూచనలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇలాంటి అప్పుడు యొక్క పనులకు చెందిన ఇలాంటి సమస్యలున్న అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## ఈ సోమవారం కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజావాణి దరఖాస్తులు

**–మార్చి 02 తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా ప్రజావాణి**
**–జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 22 ఫిబ్రవరి



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని ఆర్డీవో కార్యాలయాలతో పాటు తాసిల్దార్ కార్యాలయంలో యధావిధిగా కొనసాగుతుందని ఈ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డేస్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన జరుగుతుందని , మార్చి 02 వ తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తు దారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు ఆర్టీవో, మండల స్థాయిలో అందజేయవచ్చని తెలిపారు.

## మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సత్కారం



హుజురాబాద్ ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

జమ్మికుంట పట్టణంలో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ మరియు 21వ వార్డు సభ్యుడు చింతలశ్రీను జమ్మికుంట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నూతన ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. పట్టణంలో వైద్య సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, డ్రైనేజ్ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాప్ లో యజమాను మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో ముళ్ళపొదలు తొలగింపు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)22/02/26

నేడు అయిజ మున్సిపాలిటీ 1వ వార్డు స్మశాన వాటికలో కంప చెట్లు విపరీతం గా పెరగడంతో ప్రజలకు ఇబ్బంది కలిగింది. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో,1వ వార్డు కౌన్సిలర్ కె. తిరుమలేష్ మున్సిపల్ జేసీబితో ముళ్ళపొదలను సమర్ధవంతంగా తొలగించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించిన పోలీస్ శాఖ



**దమ్మపేట, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22**

దమ్మపేట మండల కేంద్రంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఆటో యూనియన్ సభ్యులు, వాహనదారులు మరియు గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో వెంటనే సహాయం అందించాలని, అత్యవసర సేవల కోసం 108 అంబులెన్స్ సేవలకు వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ప్రమాద సమయంలో తొలి స్పందన ఎంతో ప్రాణాలను కాపాడగలదని వివరించారు. అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు భద్రత పై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు.

## జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో "జూనియర్స్ అండర్-13 ఓపెన్ చెస్ టోర్నమెంట్



**కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)**

కరీంనగర్‌లోని భగత్ నగర్ చైతన్య యూత్ క్లబ్‌లో ఆదివారం రోజున జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో "జూనియర్స్ అండర్-13 ఓపెన్ చెస్ టోర్నమెంట్-2026 నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ అనూప్ కంకటి పర్యవేక్షణలో నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు కంకటి కనకయ్య,ఈ పోటీల్లో అండర్-13 విభాగంతో పాటు ఓపెన్ కేటగిరీలో కూడా క్రీడాకారులు పాల్గొన్నారు.గాలిపెల్లి సాయి హర్ష గోల్డ్ మెడల్ సాధించారు. జీనియస్ చెస్ అకాడమీ కరీంనగర్‌లోని చిన్నారుల కు వృత్తిపరమైన చెస్ శిక్షణను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది విద్యార్థులు ఇప్పటికే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## మిత్రుల అమూల్య చేయూత

**- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**

**ఆత్మకూర్ ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక):**



స్నేహం అంటే కేవలం పాఠశాల జ్ఞాపకాలు మాత్రమే కాదు, అవసరమైన సమయంలో అండగా నిలబడటం కూడా అని 199697 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమ ఉదార స్వభావం ద్వారా నిరూపించారు. ఆత్మకూరు మండలం కామారం గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు నెల్లుట్ల గోవర్ధన్ ఆకస్మికంగా మృతి చెందగా ఆయన కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించి, నిజమైన స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఈ క్లిష్ట సమయంలో "మేమున్నాం" అంటూ ముందుకు వచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం ద్వారా వారు ఆర్థిక సహాయంతో పాటు మానసిక భరోసాను కూడా కల్పించారు. ఇది కేవలం డబ్బు సహాయం మాత్రమే కాకుండా, పరస్పర నమ్మకం, అనుబంధం, సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. మిత్రుల ఈ గొప్ప మనసుకు స్థానికులు అభినందనలు తెలియజే స్తున్నారు. అవసర సమయంలో తోడుగా నిలబడే మీలాంటి స్నేహితులు ప్రతి బ్యాచ్‌కు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొంటున్నారు. మిత్రుల స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా కొనసాగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠం అల్లంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర భారీ పరిశ్రమల ఉక్కు శాఖ మంత్రివర్యులు శ్రీ కుమారస్వామి దంపతులు



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)22/02/26**

ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లాలో అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠం అల్లంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు శాఖ మంత్రివర్యులు శ్రీ కుమారస్వామి దంపతులు ఎమ్మెల్యే శ్రీ ,అల్లంపూర్ ఎమ్మెల్యే శ్రీ విజయుడు, కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అమ్మవారిని దర్శించుకున్న ,ఆశీస్సులను పొందడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు దంపతులకు ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేద ఆశీర్వచనాలు అందించారు. కేంద్ర మంత్రివర్యులు శ్రీ కుమారస్వామి దంపతులకు అనంతరం అమ్మవారిని దర్శించుకున్న, శేషవస్త్రం, తీర్థప్రసాదాలను మంత్రి దంపతులకు ఆశీర్వాదం అందజేశారు.



**అనంతరం గద్వాల ఎమ్మెల్యే**

కేంద్ర మంత్రివర్యులు గారికి వినతిపత్రం ఇచ్చి గద్వాల్ నియోజకవర్గానికి ఇండస్ట్రీలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. మంత్రి స్థానికులంగా స్పందించి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

**కేంద్ర మంత్రివర్యులు మాట్లాడుతూ....**

తన అనుభూతులను కన్నడలో పంచుకున్నారు. ఈ అద్భుతమైన శక్తిపీఠాన్ని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతం. అమ్మవారి ఆశీస్సులు దేశ ప్రజలందరిపై, ముఖ్యంగా రైతు సోదరులపై ఉండాలని ప్రార్థించాను అని ఆయన అన్నారు. కర్ణాటకకు సరిహద్దులో ఉన్న ఈ క్షేత్రానికి పెద్ద సంఖ్యలో వచ్చే కన్నడ భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, తెలుగు, కన్నడ రాష్ట్రాల మధ్య ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుబంధం విడదీయలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సంగాల నర్సింహులు లక్ష్మన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో పసిపాప మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**- బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**


**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 22:(తెలంగాణ పత్రిక):-**

నాగర్ కర్నూలు జిల్లాలో కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసి,రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ డిమాండ్ చేశారు. స్థానిక మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద బీసీ జేఏసీ మరియు రజక సంఘాల ఆధ్వర్యంలో డాడీ మరియు పసిపాప మృతికి కారణమైన వారిని శిక్షించాలని స్తూపం వద్ద నిరసన చేయడం జరిగింది వారు మాట్లాడుతూ రజక కులానికి చంద్రకళ అతని కుమారుడు గణేశ్ మల్లన్న దేవుని దర్శనానికి వెళుతుండగా కొంతమంది అగ్రకులాల వారు అడ్డుకొని చాకలి చంద్రకళ మరియు ఆమె కొడుకు గణేష్ కోడల్ని కూతురుని బూతులు తిడుతూ దారుణంగా కొట్టడమే కాకుండా రెండు నెలల పసిపాప ఉందని కూడా కనికరం లేకుండా వారి మీద దాడి చేయడంతో తీవ్ర అస్వస్థతతో రెండు నెలల పసిపాప మృతి చెందిందని వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి. అలాగే వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు, దోషులకు శిక్ష పడే దాక బీసీ జేఏసీ మరియు



రజక సంఘాల పోరాటం ఆగదన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల సుధాకర్, రజక, బీసీ యువజన నాయకులు ఎస్ పి నాయుడు, తుపాకుల తుకరం, వెంకన్న, సైదులు, నారాయణ బాలరాజు, యాదగిరి, దోమలపల్లి నవీన్, రాంగౌడ్, శ్రీనివాస్, లవంకుమార్, స్వాతి, లావణ్య, త్రివేణి, పార్వతి,, గాయత్రీ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ బంధాల గౌరవం సాంప్రదాయ పెళ్లిళ్లే నిజమైన ఆదర్శం



**- వివాహ మహోత్సవంలో ప్రముఖుల సందడి**

**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 22, (తెలంగాణ పత్రిక ):**

జగిత్యాల పట్టణంలోని బండారి గార్డెన్స్‌లో నేతాజీ ఒకేషనల్ కాలేజీ సింగం భాస్కర్ పుత్రిక వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. వేదమంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ శుభవేళకు పలువురు ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావసంత సురేష్, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ



శ్రావణి ప్రవీణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, కుటుంబ బంధాలు మరియు సాంప్రదాయ విలువలను కాపాడుతూ నిర్వహించిన ఈ వివాహం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవితాన్ని సాఫల్యంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకకు బంధువులు, మిత్రులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో వధు వరులను ఆశీర్వదించారు.

## ఎమ్మెల్యే రమణారెడ్డికి ప్రాణహాని ఉంది

**- ఏమి జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత**

**- జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్నరాజులు**

**కామారెడ్డి, ఫిబ్రవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై శనివారం కాంగ్రెస్ గుండా దాడికి నిరసనగా, జరిగిన పరిణామాల పై బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చకు రమ్మంటే క్యాంపు కార్యాలయంలోకి దాడి కి వచ్చారు. ఆరోపణ చెందిన వ్యక్తి రావాలని పిలుపునిస్తే కాంగ్రెస్ నాయకులను వెంట వేసుకొని వచ్చి డ్రామాలు చేశారు. మా నాయకుడు ఎమ్మెల్యే కాటేపల్లిరమణ రెడ్డి కి ప్రాణ హాని ఉంది. వారికి తగు రక్షణ కల్పించాలి. నిన్న కామారెడ్డి ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన తర్వాత రమణ రెడ్డికి మద్దతుగా కామారెడ్డి కి బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్, రావు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ , ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్ ని, ఎమ్మెల్ అంజిరెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు ఎండల లక్ష్మీనాయణ గారిని మార్గ మధ్యలో అడ్డుకొని అరెస్ట్ చేసి కామారెడ్డి కి రానీయకుండా ఆదుకోవడం జరిగింది. ఎన్ని అరెస్ట్ లు చేసిన నీతిగా ఉన్న రమణ రెడ్డి జోలికి వస్తె ఊరుకునేది లేదని ఆయన వెంట బీజేపీ పార్టీ మొత్తం ఉందని అన్నారు.

# బండరావిరాల అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం

**- సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్**

**- 60 రోజుల పాలనపై ప్రగతి నివేదికలి**

**అబ్దుల్లాపూర్ మెట్ ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక ):**

బండరావిరాల గ్రామ సర్పంచ్‌గా కందికంటి విజయ్ కుమార్,నూతన పాలక వర్గం పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి విజయవంతంగా రెండు నెలలు పూర్తయ్యాయి.గతేడాది డిసెంబర్ 22న బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిని సర్పంచ్ వెల్లడించారు.ఈ స్వల్ప కాలంలోనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పాలక వర్గ సహకారంతో ఒక్కొక్కటిగా నెరవేర్చడంలో ఆయన తనదైన ముద్ర వేశారు.పదవి చేపట్టిన వెంటనే వార్డు సభ్యులతో కలిసి వార్డు బాట కార్యక్రమం నిర్వహించి,ప్రతి వార్డులోని సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు.గడిచిన 60 రోజుల్లో చేపట్టిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు**

ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు పాఠశాల ఆవరణకు అనుసంధానంగా ఉన్న వాటర్ ఫిల్టర్,డ్వాక్రా భవనం,గ్రామ పంచాయతీ కార్యాలయాలను పాఠశాల నుండి వేరు చేస్తూ,విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించారు.

**ఉపాధ్యాయుల కొరత**

పాఠశాలలో టీచర్ల కొరతను పరిష్కరించడానికి స్వయంగా జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి సమస్యను వివరించారు.గ్రామంలోని 3,7,8,9 వార్డులలో విద్యార్థుల కోసం గుండోజి రంగదాసు పేరుతో ఉచిత ట్యూషన్ పాయింట్లను వార్డు సభ్యులు తమ తమ వార్డులలో ఏర్పాటు చేశారు.ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నారు.ట్యూషన్ చెప్పే టీచర్లకు వార్డు సభ్యులే తమ సొంత నిధులతో జీతాలు ఇస్తుండటం విశేషం.అంగన్‌వాడీ కేంద్రాలను ప్రత్యేకంగా తనిఖీ చేసి,అక్కడ ఉన్న సమస్యలను పాలక వర్గం ఆధ్వర్యంలో తక్షణమే పరిష్కరిస్తున్నారు.

**మౌలిక వసతులు అభివృద్ధి పనులు పంచాయతీ కార్యాలయ ఆధునీకరణ**

గ్రామ పంచాయతీ కార్యాలయానికి సరికొత్త రూపు తీసుకువచ్చారు.పెండింగ్‌లో ఉన్న ప్లంబింగ్,ఎలక్ట్రిసిటీ మరమ్మతులు పూర్తి చేయించి,నూతన పెయింటింగ్‌తో కార్యాలయాన్ని తీర్చిదిద్దారు.అలాగే,కొత్తగోళ్ళ చందు సహకారంతో పంచాయతీ ఆవరణలో మట్టిని పోయించి,చదును చేయించడం జరిగింది

**అనురాగ్ యూనివర్సిటీతో ఒప్పందం**

గ్రామ సమగ్ర అభివృద్ధి,సంక్షేమం కోసం వెంకటాపూర్‌లోని ప్రతిష్టాత్మక అనురాగ్ యూనివర్సిటీతో ప్రత్యేక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.

**తాగునీటి సమస్య పరిష్కారం**

గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన వాటర్ ఫిల్టర్ పనులను దంటపల్లి శ్రీధర్ రెడ్డి రిటైర్డ్ విఆర్ఓ,డైనోవరల్డ్ పార్క్ మేనేజ్మెంట్ వారి సహకారంతో పూర్తి చేయించి



ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారు.అలాగే గ్రామంలో మంచినీటి కొరత తలెత్తకుండా కొత్త మోటార్లు,పైపులైన్ మరమ్మతులు చేపట్టారు.

**రహదారులు విద్యుత్**

పరి-సప్తగిరి డంబార్ ప్లాంట్,స్థానిక లారీ ఓనర్లు కొత్త కిషన్ గౌడ్,మొలుగు దానెష్,కుర్రి జంగయ్య సహకారంతో ప్రధాన రహదారులపై ఉన్న గుంతలకు ప్యాచ్ వర్క్ చేయించారు.ఇందిరా నగర్ కాలనీకి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించడంతో పాటు,గ్రామంలోని వీధి దీపాలను పునరుద్ధరించారు.

**ఉపాధి హామీ**

గ్రామంలో 100 రోజులు ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి కూలీలకు పని కల్పించారు.

**రైతు సంక్షేమం ఆరోగ్యం**

రైతులకు అందాల్సిన పీఎం-కిసాన్, బీమా,సబ్సిడీలు సకాలంలో అందేలా ఈ కేవైసీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.డెంగ్యూ,మలేరియా వ్యాధులు ప్రబలకుండా గ్రామంలోని ప్రతి వీధి,కాలనీలు,పరిసర ప్రాంతాలలో దోమల నివారణ మందు (ఫాగింగ్) పిచికారీ కార్యక్రమం చేపట్టారు.అలాగే మురుగు కాలువల పూడికతీత పనులను కూడా పర్యవేక్షిస్తున్నారు.

**గ్రామ ప్రజలకు సర్పంచ్ విజ్ఞప్తి**

గ్రామస్తులు మంచినీటిని వృథా చేయవద్దని,తడి-పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,గ్రామంలో నూతనంగా గృహాలు నిర్మించే వారు రోడ్లపై రాంప్‌లు,మెట్లు కట్టి రాకపోకలకు ఇబ్బంది కలిగించవద్దని,సెట్ బ్యాక్ నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.పిల్లలను మొబైల్ ఫోన్లకు,బైకులకు దూరంగా ఉంచి చదువుపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని సూచించారు.గతంలో నిర్మించిన వైకుంఠధామాన్ని త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని,గ్రామస్తులందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూస శంకర్,వార్డు సభ్యులు గుండ్ల భవాని-శివ ముదిరాజ్,నేమురగోముల మహేష్,కన్నె భరత్ యాదవ్,కందికంటి అనూష-ప్రవీణ్,ఏర్పుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ధ్వజ స్తంభ మహోత్సవం



**- దర్శించుకున్న డిఎస్పి నాగేంద్ర చారి**

**- ముఖ్యఅతిథిగా పీఠాధిపతులు అల్వాల పుండరీకం ఆచార్య నల్ల నాగుల భాను ఉదయ ఆచార్య**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గజ స్తంభ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ చైర్మన్ తాటికొండ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఠాధిపతులు శ్రీశ్రీ శ్రీ అల్వాల పుండరీకం ఆచార్య, నల్ల నాగుల భాను ఉదయ ఆచార్య, డి.ఎస్.పి నాగేంద్ర చారిలు మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ప్రధాన పీఠాధిపతి ఆల్వాపు పుండరీకం ఆచార్య మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గజ స్థంభ మహోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ పుణ్యఫలం లభిస్తుందన్నారు, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్క భక్తుడు దేవుడి ఆశీస్సులతో చల్లగా ఉంటారని శ్రీ వెంకటేశ్వర స్వామి తర్వాత గురువుగా పేరుపొందిన పోతులూరి వీరబ్రహ్మం స్వామి అని తెలిపారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర గజ స్తంభ మహోత్సవానికి పాల్గొన్న ప్రతి ఒక్క భక్తులకు గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ దేవుని ఆశీస్సులతో ఈ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని ఈ కార్యక్రమానికి దాతలుగా నిలిచిన గజస్తంభ దాత ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ స్వామి డాక్టర్ అభినయ్ హాస్పిటల్ కి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన రైస్ మిల్ల యజమానులకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ తాటికొండ తిరుపతి , విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు, పాలోజీ లక్ష్మి నర్సింలు, ఉపాధ్యక్షులు, తాటికొండ రాజు, ఆలయ కమిటీ సభ్యులు, రామాంజనేయులు ఆర్ఎంపి వైద్యులు రాజారాం స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆధ్వర్యంలో 55వ డివిజన్ కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్‌కు ఘన సన్మానం



**- 55వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తాం**

**- కోతులు కుక్కల పట్టివేతకు కార్పొరేషన్ కౌన్సిల్లో తీర్మానిస్తాం**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ కూలి లైన్ లో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ సింగర హరిహరన్ ను మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్. యు సి.సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డిని యుక్తి పేద ప్రాంత సమాఖ్య డ్వాక్రా సంఘాల సభ్యులు అంగన్వాడి టీచర్స్ కలిసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ సింగర హరిహరన్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతగానో కృషి జరుగుతుందని చెప్పారు. 55వ,డివిజన్ లో డ్వాక్రా సంఘాల సమావేశాలు వార్డు ప్రజల చిన్నచిన్న ఫంక్షన్స్, ప్రభుత్వ అధికారుల కార్యక్రమాల అమలు



కోసం గతంలోనే 50 లక్షలు నిధులు తో శంకుస్థాపన చేయబడి పెండింగ్లో ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మించడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజలను గాయ పరుస్తూ భయపెడుతున్న కోతులను కుక్కలను పూర్తిగా పట్టించడానికి, కార్పొరేషన్ కౌన్సిల్ తోపాటు జిల్లా కలెక్టర్ కమిషనర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి మీరాబాయి, ఓ.బీలు కాకటి లక్ష్మి, కమిటీ కార్ శోభ, లింగాలప్రమీల, చిప్పా లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ప్రసన్న లక్ష్మి రాధా రజిని పద్మ మరియు డ్వాక్రా శ్రీయుక్తి పేద ప్రాంత సమాఖ్యసభ్యులు డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 22, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట మండల కేంద్రంలో కాకతీయ గేట్ సమీపంలో సెకపల్లి శ్రీనివాసరావు నూతన టీ మ్యాజిక్ కేఫ్‌ను ప్రారంభోత్సవం చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నారంవారిగూడెం గ్రామం లో పేరం వారి పంచకట్టు వేడుక దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో ఇస్రం వారి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేత..

**- ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణ సాగర్ నేత..**



**వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది వీరవేన కుమార్ అనే వ్యక్తికి అనారోగ్యం కారణాలవల్ల ఆయనకు రెండు కాళు పక్షవాతానికి గురై ఇంటికి పరిమితంఅయ్యాడు చాలా బాధపడుతూ ఆర్థికంగా నష్టపోయి ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో తో కుమార్ కు ఆదివారం వీల్ చైర్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ నేత, అందె కుమార్, జీడి వెంకటస్వామి,మారముల్ల అంజి,వీరవేన సమ్మయ్య, రాజమోహన్,పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష




**ముధోల్:22ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో ఆదివారం ఐదవ తరగతి,6,7,8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కొరకు టీజీ సెట్ 2026 గురుకుల ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్, మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ అమృత, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మ లు తెలిపారు.మూడు పరీక్ష కేంద్రంలో 1000మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా 29 మంది విద్యార్థులు పరీక్షలకు గైరాజరయ్యారన్నారు. ఈ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 985 మంది విద్యార్థులు పరీక్ష రాయడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును చేపట్టారు.

# ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్..

**- పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు హద్నూర్ ఎస్.ఐ సుజిత్..**



తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) ఫిబ్రవరి 22,

న్యాల్కల్ మండలం రాజోల గ్రామ పరిధిలో ప్రభుత్వ అటవీ భూమిలో గల ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు హద్దునూర్ ఎస్సై మరియు సిబ్బంది కలిసి రైడ్ చేసినారు. ఐదుగురు జూదరులు పేకాట ఆడుతుండగా హద్నూర్ పోలీసులకు అందిన సమాచారం మేరకు పేకాట ఆడే స్థలం దగ్గరకి వెళ్లి వారిని పట్టుకోవడం జరిగింది. మరియు 2100 డబ్బులు మరియు వారు వాడుతున్న ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా చట్టాన్ని అనుసరించి వారి పై తగిన చర్య తీసుకుంటామని తెలియజేయడమైనది. నేర నివారణలో ఇటువంటి సంఘటనలు మరియు ఇటువంటి నేరాలు జరగకుండా పోలీసు వారికి ముందస్తు సమాచారం అందించగలరని హద్నూర్ ఎస్.ఐ సుజిత్ గారు తెలిపారు.

# నెల వ్యవధిలో తల్లి దండ్రుల మృతి

**- అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు**



నంగునూరు, ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక)

నెల వ్యవధిలోపే అమ్మ,నాన్నలను కోల్పోయిన కుటుంబానికి పీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అండగా నిలిచారు.సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొల్లు మహేశ్ తండ్రి బొల్లు కనకయ్య నెల కిందట మరణించారు. పది రోజుల కిందట తల్లి బొల్లు వెంకవ్వ చనిపోయింది. నెల లోపు వ్యవధిలో అమ్మ నాన్నలు చనిపోయి తీవ్ర దుఃఖంలో ఉన్న బొల్లు మహేశ్ పరిస్థితిని సిద్ధన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న పీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపడమే కాక తన వంతు సాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల రాంరెడ్డి, చిలకల రాజు, పంగ శేఖర్, బొల్లు సంజీవ్, ఆదిమూలం మహేశ్, వార్డు సభ్యులు కొలుపుల శ్రీశైలం, కందికట్ల రాజు తదితరులు బియ్యాన్ని బొల్లు మహేశ్ కు అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ కు వారు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# నాయకత్వం మీది నమ్మకం మాది

**- గెలుపు మనది అభివృద్ధి లక్ష్యం**

**- అరుణ్ పటేల్ అండతో ఖాసీం గౌడ్ గెలుపు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో గల బాలకృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో యువ నాయకుడు మనందరి ఆత్మీయుడు ఆకారపు అరుణ్ పటేల్ బలపరిచిన అభ్యర్థి ఖాసీం గౌడ్ 421 ఓట్ల మెజారిటీతో అద్భుత విజయాన్ని అందుకున్నారు. ఈ విజయం కాలనీ ప్రజలకు, అభివృద్ధికి దక్కిన గౌరవం. ఖాసీం గౌడ్ కి మద్దతు తెలిపి గెలిపించిన కాలనీ వాసులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అరుణ్ పటేల్ నాయకత్వంలో మన కాలనీ మరిన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశిస్తున్నాము.

# కుమ్మెర జాతర ఘటన అమానుషం బాధితులకు న్యాయం చేయాలి

**- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్ డిమాండ్.**

గోదావరిఖని ఫిబ్రవరి 22(తెలంగాణ పత్రిక )



నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో జరిగిన దారుణ ఘటనపై ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కవ్వంపల్లి సతీష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేవలం రూ.100 కానుక వసూలుపై రసీదు అడిగినందుకు మాదిగ, రజక కులస్తులపై అదే గ్రామానికి చెందిన రెడ్డి వర్గీయులు దాడి చేయడం గర్హనీయమని ఆయన అన్నారు. బాధితులను గదిలో బంధించి రెండు గంటల పాటు చితకబాదడం, కులం పేరుతో దూషించడం అమానుషమని, ఇది ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనలో రెండేళ్ల చిన్నారిని కాలితో తన్నడం వల్ల ఆ పసిప్రాణం పోవడం అత్యంత విషాదకరమని సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ తుకారాం రెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు ఈ దాడికి పాల్పడటం చూస్తుంటే అధికార బలంతో పేద వర్గాలపై అణచివేత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ఒక చిన్న ప్రశ్న అడిగినందుకు ఇంతటి దారుణానికి ఒడిగట్టడం ఏ రకమైన న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం, పోలీసులు వెంటనే స్పందించి, నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కవ్వంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విచారణ జరిపి, బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ప్రజాసంఘాలు, విద్యావంతులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

**- రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి22(తెలంగాణ పత్రిక)



కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి కాంగ్రెస్ శ్రేణుల అరాచకానికి నిదర్శనమని, కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్నారని , రాష్ట్రవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తల దాడులు దౌర్జన్యాలు , అరాచకాలు సర్వసాధారణమైపోయాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి అన్నారు. కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావు ను అక్రమంగా అరెస్టు చేయడాన్నీ ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పాలనలో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖ అట్టి పెట్టుకొని శాంతి భద్రతలను పరిరక్షించలేని దారుణ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.శాంతి భద్రతలను పరిరక్షించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల రౌడీయిజం రాష్ట్రంలో పెరిగిపోయిందన్నారు. నిత్యం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాడులు దౌర్జన్యాల సంస్కృతులను పెంచి ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నరసింహ రాజు కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బండ రమణ రెడ్డి సోమిడీ వేణు ప్రసాద్, బండారి వేణు,సౌగాల కొమురయ్య,నాంపల్లి శ్రీనివాస్ తాటి ప్రభావతి,ఎన్నం ప్రకాష్ .కోడూరి చంద్ర బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,లోకేష్ నాయకులు వుగెలే సుధాకర్, దాసరి రమణ రెడ్డి తణుకు సాయి,కుంట తిరుపతి జాడి బల్ రెడ్డి,అడిచేర్ల రాజు ఉప్పర్పెల్లి శ్రీను,లడ్డూ ముందాడ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ ప్రజల ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యం

**- బిజెపి నాయకులు రాచకొండ శివ కుమార్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక



బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్‌లో బీరప్ప గడ్డ డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిజెపి యువ నాయకులు రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీ అభయ ట్రస్ట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఎంబిసి మొదటి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ శివకుమార్ లాంటి యువ నాయకులకు రాజకీయాల్లో సరైన అవకాశాలు ఇస్తే, సమాజానికి మరింత సేవలు చేస్తారు సేవాభావం ఉన్న యువత ముందుకు రావాలి. అలాంటి నాయకత్వం భవిష్యత్తు రాజకీయాలకు అవసరం.”అని పేర్కొన్నారు. అలాగే చిలకనగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గొనే శ్రీకాంత్ కూడా యువత సేవా భావాన్ని ప్రశంసించారు వందలాది మంది ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచిత మందుల పంపిణీ నిపుణులైన వైద్యుల ప్రత్యక్ష సలహాలు ప్రజల ఆరోగ్యం కాపాడటం మాటల్లో కాదు కార్యక్రమం చేసి చూపించాలి అనే నమ్మకంతో ఈ శిబిరాన్ని నిర్వహించాం. బీరప్పగడ్డ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటాం శివకుమార్ అన్నారు.

## పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిఎల్ఎఫ్ 2026 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**- ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు పోకల నాగయ్య.**

గోదావరిఖని, ఫిబ్రవరి 22.(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).



పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని టిఎల్ఎఫ్ భవన్లో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమన్వయకర్త పోకల నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరై విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోకల నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినటువంటి టిఎల్ఎఫ్ ప్రవేట్ అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ముందుంటుందని గత 15 సంవత్సరాలుగా ఎంతోమంది అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తూ వారి వెన్నంటూ ఉంటుందని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి డిగ్రీ లెక్చరర్ల ఉద్యోగ నోటిఫికేషన్ ఇప్పటివరకు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి అందులో ప్రైవేట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ అధ్యాపకులకు వెయిటేజ్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి కోరడం జరిగింది అంతేకాకుండా డిగ్రీ లెక్చరర్ల నోటిఫికేషన్లు అర్హతలు చేస్తున్నటువంటి మార్పులు సరైనవి కావని వాటిని మరోసారి పునర్ ఆలోచన చేసి పాత పద్ధతిలోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తాజుద్దీన్ బాబా మహమ్మద్, ఆవుల రాజేష్ యాదవ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పావని శ్రీనివాసు,కేశవరెడ్డి మరియు రామగుండం ఎల్ఐసి అధ్యక్షులు జనగామ సదయ్య, జాయింట్ సెక్రెటరీ చింతం శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ న్యాయంలో మీడియా పాత్ర" రౌండ్ టేబుల్ సమావేశం

భిక్కనూరు ఫిబ్రవరి 22 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్న ఫార్మా కంపెనీల తీరుపై ఆందోళనలు వ్యక్తం చేస్తూ, "పర్యావరణ న్యాయంలో మీడియా పాత్ర" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం హైదరాబాద్ "ప్రెస్ క్లబ్ "లో జరిగింది. ఈ సమావేశం పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం మరియు మీడియా బాధ్యతలపై గంభీర చర్చలకు వేదికగా నిలిచింది. సమావేశంలో మేధావులు, సీనియర్ "జర్నలిస్టులు," ఫార్మా నిపుణులు, సైంటిస్టులు, పర్యావరణ కార్యకర్తలు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. భిక్కనూరు ప్రాంతం నుంచి మహిపాల్, మోహన్ హాజరై స్థానిక పరిస్థితులను వివరించారు.



**ఫార్మా కంపెనీల ప్రభావం పై ఆందోళనలు**

చర్చల సందర్భంగా ఫార్మా పరిశ్రమల వల్ల కలుగుతున్న పర్యావరణ నష్టం, విషవాయువుల వ్యాప్తి, భూగర్భ జలాల కలుషీకరణ, ప్రజల ఆరోగ్యంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలను నిపుణులు విశ్లేషించారు. అభివృద్ధి పేరుతో పరిశ్రమలు వస్తున్నప్పటికీ, పర్యావరణ ప్రమాణాలు కచ్చితంగా పాటించకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు తలెత్తుతుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ జీవనాధారాలు, ఆరోగ్యం కాపాడుకునేందుకు చేస్తున్న న్యాయపోరాటానికి బలమైన మద్దతు అవసరమని స్పష్టం చేశారు.

**ప్రజాభిప్రాయ సేకరణలో మీడియా పాత్ర**

కొత్తగా ఏర్పడబోయే కంపెనీపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పెద్ద ఎత్తున సంఘటితమై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచిన విషయాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా సాక్షి పత్రిక ద్వారా ఈ అంశం విస్తృత ప్రచారం పొందిందని పేర్కొన్నారు. ఇతర ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సంస్థలు కూడా ప్రజల తరపున మద్దతు తెలిపాయని తెలిపారు.

**మీడియా బాధ్యతలపై స్పష్టత**

సమావేశంలో పాల్గొన్న నిపుణులు మీడియా పాత్రను "ఫోర్త్ ఎస్టేట్"గా విశదీకరించారు. మీడియా లేకపోతే ప్రజల సమస్యలు వెలుగులోకి రావు.

**మీడియానే ప్రజల గొంతుక.**

పర్యావరణ అన్యాయాలను బయటపెట్టడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్ తరాల భద్రత కోసం మీడియా నిరంతరం కృషి చేయాలి.

ప్రజలు న్యాయపోరాటం చేస్తున్నప్పుడు ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేది మీడియానే అని స్పష్టం చేశారు.

**నిపుణుల సూచనలు**

అభివృద్ధి అవసరం ఉన్నప్పటికీ అది పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకునేలా ఉండకూడదని సూచించారు. పరిశ్రమల స్థాపనకు ముందు కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలు, పారదర్శకత, ప్రజల అనుమతి తప్పనిసరి చేయాలని అభిప్రాయపడ్డారు.

**ప్రముఖుల పాల్గొనిక**

ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, టిపిజేఏసీ కో-కన్వీనర్ కన్నెగంటి రవి, దిలీప్ కుమార్, కొండలరావు, నారాయణ రావు, డాక్టర్ ఎస్.కే. హసీనా, డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు, ఆర్.ఎస్. శర్మ, పణి కుమార్, అక్షదీప్ ఫౌండేషన్ సందీప్, చీఫ్ ఇంజనీర్ దత్త, క్లైమేట్ చేంజ్ కార్యకర్త కారుణ్య, డాక్టర్ పి. శ్రీనివాసరావు, రవిపతి శిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం స్పష్టమైన సందేశాన్ని అందించింది. "ప్రజల ఆరోగ్యం ముందు లాభాలు తరువాత." పర్యావరణ పరిరక్షణే నిజమైన అభివృద్ధి అని ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. మీడియా-ప్రజలు కలసి పర్యావరణ న్యాయం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# జిన్నారం శ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం





**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన..**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించేలా నూతన ఆలయాలు నిర్మించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200లపైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.. జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయానికి గతంలోనే 16 లక్షల రూపాయల విరాళం అందించడం జరిగిందని.. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివ భక్తుల విజ్ఞప్తి మేరకు ఆలయం పరిధిలో సన్నిధానం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు. నాయకులు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# మేడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**- విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం**

**- గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించిన కలెక్టర్**

వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి , తెలంగాణ పత్రిక

జిల్లాలో ప్రజలకు సమయపాలనతో, నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. శనివారం నల్లబెల్లి మండలం మేడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తించే వైద్యులు, సిబ్బంది హాజరు వివరాల పై ఆరా తీసి, హాజరు రిజిస్టర్ సహాపలు రికార్డులను పరిశీలించారు. విధుల్లో గైర్హాజరు కావడం, హాజరు రికార్డులను సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నెల రోజుల్లో గడువు ముగియనున్న మందులు, టీకాలను ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఔషధ నిల్వలను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు వినియోగానికి అనుకూలం కాని మందులు ఇవ్వడం గమనించిన కలెక్టర్, ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.విధుల్లో స్టాఫ్ నర్సుల సంఖ్య తక్కువగా ఉండడంపై వివరాలు తెలుసుకున్నారు. పీహెచ్‌సీ డాక్టర్ గైర్హాజరు కావడంతో స్టాఫ్ నర్స్ కేంద్రాన్ని నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తనిఖీకి వచ్చిన సమయంలో ఎంఎల్హెచ్పీ, ఆయుర్వేద వైద్యుడు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో లేకపోవడం పై కూడా వివరణ కోరారు.పీహెచ్‌సీ డాక్టర్ యాంటీ వీనం మందు తీసుకురావడానికి వెళ్లినట్లు తెలిపినప్పటికీ, ఇన్‌చార్జ్ డీఎంహెచ్వో ద్వారా వెంటనే నిర్వహించిన విచారణలో ఆ మందు తీసుకురాలేదని తేలింది. అలాగే ల్యాబ్ టెక్నీషియన్ రక్తపరీక్షలు నిర్వహించడం లేదని కలెక్టర్ గుర్తించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, వైద్యులుసిబ్బంది గైర్హాజరు కావడం, సరైన వైద్యం అందకపోవడం పై రోగులు వ్యక్తం చేసిన అసంతృప్తిని నమోదు చేసుకున్నారు. పీహెచ్‌సీ డాక్టర్ విధులకు గైర్హాజరు కావడంపై తక్షణ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్వోను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని, బాధ్యతారాహిత్యంపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు.

## దగ్ధమైన పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీకి సంబంధించిన అధికారుల తో మాట్లాడి అన్నీ విధాల ఆదుకుంటామని చెప్పారు

**- పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీ యజమాని తో కలిసి మనోధర్యం చెప్పడం జరిగింది**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)21/02/26

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి కొన్ని కోట్ల రూపాయల విలువైన పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీ పూర్తిగా మంటల దాగిదగ్ధమైంది. ఈ దుర్ఘటన తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అయిజ మండల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వావిలాల రంగారెడ్డి అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్, జరిగిన నష్టానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తాను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి గారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి, మంటల్లో దగ్ధమైన ఫ్యాక్టరీని స్వయంగా పరిశీలించారు.

**ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ:**

కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కష్టపడి నిర్మించిన ఈ ఫ్యాక్టరీ మంటలకు బలైపోవడం అతి బాధాకరం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అలంపూర్ నియోజకవర్గంలో అగ్నిమాపక ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం, అధికారులను కోరుతున్నాను.

## నూతన టీస్టాల్ ప్రారంభోత్సవం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున చెరీపల్లి సతీష్ టీ స్టాల్ జనరల్ స్టోర్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ ముస్తఫానగర్ ఉప సర్పంచ్ శివంది దేవేందర్ మాజీ వార్డ్ మెంబర్ బండ రమేష్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఐలేని ప్రసాదరావు వార్డు సభ్యులు ఈరబోయిన రమేష్ మాజీ వార్డు సభ్యులు కొక్కు వెంకటి యాదవ్ ఏడబోయిన నారాయణ బిజెపి నాయకులు బండ దేవయ్య మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ పట్టణ అధ్యక్షులు శేషిధర్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

నియోజకవర్గానికి చెందిన రిపోర్టర్ శివతేజ(లడ్డు) & వైష్ణవి నిశ్చితార్థ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ హాజరై వరుడువధువులను ఆశీర్వదించారు. అలాగే అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫారెస్ట్ అధికారుల హెచ్చరిక చిరుత కలకలం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22

మోత్కూరావుపేట,తుర్తి మరియు అంబారిపేట, పరిసర ప్రాంతాలలో పులి సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని, పోతారం, పోతారం తండా అటవీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున ఏవరైనా పొలాల చుట్టూ కరెంటు వైర్లు వేయవద్దని మరియు ఒంటరిగా అటవీ పరిసర ప్రాంతాల్లోకి వెల్లవద్దని మరియు పులికి హాని కలిగించే ఎలాంటి ఉచ్చులు, ఉరులు పెట్టకూడదని విజ్ఞప్తి చేస్తున్నరు ఒకవేళ ఎవరైనా అటవీ నిభందనలు అతిక్రమిస్తే అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగును....

## దమ్మన్నపేటలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యోగా కార్యక్రమం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దమ్మన్నపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదో రోజులో భాగంగా ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ /ఎన్ఎస్ఎస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పీవో పాక ధర్మపురి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు యోగ కార్యక్రమంలో సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామల్ల సంపత్, భూక్య తిరుపతి,జూనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యోగ అభ్యసనాలను నేర్పించారు మన భారతదేశం నేర్పిన యోగ అభ్యసనాలను ఈరోజు ప్రపంచమే గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జూన్ 21న జరుపుకుంటామని యోగ శారీరక వ్యాయామం వలన వాలంటీర్లకు మానసిక ప్రశాంతత, దేహదారుఢ్యం, సమస్యల పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని, సమస్యలు ఎదుర్కొనే ధైర్యం వస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కళాశాల జంతు శాస్త్ర విభాగ ఆధ్యాపకులు కేవీ బిక్షమయ్య తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత ను పాటించాలి




ముధోల్: 22 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

వాహనదారులు రోడ్డు భద్రతను పాటించాలని ముధోల్ సిఐ రవీందర్ నాయక్ అన్నారు. జిల్లా ఎస్పీడాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఆదివారం రెండవ దశ అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ముధోల్ లో వాహనదారులకు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు,భద్రత ను పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎదుటి వాహనా లను గమనించి జాగ్రత్తలను పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపకూడద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రక్షితమైన ప్రయాణాన్ని కొనసాగి ంచాలన్నారు. ఏడు రోజుల పాటు రోడ్డు నియమాల పై కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 22 తెలంగాణ పత్రిక

నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఛైర్మెన్ నేర్ధం భాస్కర్ గౌడ్ డాక్టర్ నేర్ధం మనుషా గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష అద్దాల పంపిణీ హోమియోపతి మెడిసిన్స్ ని ఇవ్వడం జరిగింది. సత్తి రెడ్డి స్కూల్ నోబిల్ రెడ్డి ఈ కార్యక్రమానికి స్థానిక కాలనీ సంఘాలు అధ్యక్షులు ఓం ప్రకాష్ ప్రభాకర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి అంజయ్య శ్రీనివాస్ కొండల్ బాల్ రెడ్డి శ్రీకాంత్ నాగరాజు చిలకనగర్ డివిజన్ సీనియర్ నాయకులు జగదీష్ రవీందర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి రవీందర్ ముదిరాజ్ పిట్టల నరేష్ , సత్తుపల్లి రాజు గౌడ్ , నర్సింగ్ రావు తిరుపతి పాపిరెడ్డి సికందర్ అక్రమ్ మానవసేవే మాధవ సేవ నిర్వచనానికి ఇలాంటి సేవా కార్యక్రమాలను చేయడం చాలా సంతోషకరం సుమారు 500 మందికి ఉచిత కంటి అద్దాలను హోమియోపతి మందులను పంపిణీ కార్యక్రమాలు చేయడం జరిగింది.

## తెలంగాణ స్టేట్ ఓపెన్ ఇంటర్ స్కూల్స్ కరాటే ఛాంపియన్షిప్ విజేతలుగా సాత్విక, సుశాంత్

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 22

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామము కు చెందిన ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ బొర్రా ప్రసాద్ కు పన్నెండు సంవత్సరాల వయస్సు ఆరోవ తరగతి చదువుతున్న కుమార్తె బొర్రా సాత్విక, పది సంవత్సరాలు వయసు ఐదోవ తరగతి చదువుతున్న కుమారుడు బొర్రా సుశాంత్ కలరు. వీరు ఇరువురు కరాటే లో ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. వీరిద్దరూ ఖమ్మం బి.బి.ఎం హైస్కూల్లో చదువుతూ కరాటే లో చిన్ననాటి నుండి శిక్షణ పొందుతున్నారు. ఖమ్మం పట్టణ షాదిఖానా లో ఆదివారం జరిగిన కరాటే టోర్నమెంట్ లో బొర్రా సాత్విక బాలికల విభాగంలో సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ లభించగా, బాలుర విభాగంలో గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, షీల్డ్ లభించాయి. అతి చిన్న వయస్సులో పలు టోర్నమెంట్ లలో విజయం సాధిస్తున్న అక్కా తమ్ముడు లను పాఠశాల యాజమాన్యం కాంతారావు, కరాటే కోచింగ్ సి. హెచ్ రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ,సర్వేశ్వరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు




ప్రశంసలు తెలిపి, భవిష్యత్తులో మరిన్నీ విజయాలు సాధించాలి అని ఆకాంక్షించారు.

## భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు శ్రీ బెడెన్ పావెల్ 169 జన్మదినం మరియు వరల్డ్ థింకింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహణ






గోదావరిఖని, ఫిబ్రవరి 22,(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).

ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా ఆర్.జి1 యస్. ఓ టు జియం కే.చంద్రశేఖర్ హాజరై బెడెన్ పావెల్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల నుండి వచ్చిన 200 మంది స్కౌట్ మరియు గైడ్స్ లతో శాంతి ప్రగతి యాత్ర చేసారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిది యస్. ఓ. టు జియం మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో బెడెన్ పౌల్ ఒక నూతన ఒరవడిని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్ధ సేవలో ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని మరియు దేశ సేవాలో విద్యార్థి దశ నుండి ఒక సైనిక వ్యవస్తవలే విద్యార్థులను భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తూ దేశం గర్వించదగ్గ వారి ఆదర్శాలను కొనసాగిస్తున్నారని వీరి సేవలు మరువలేని వని కొనియాడారు. స్కౌటింగ్ గురించి వివిధ మెలుకువలు, ప్రాణప్రాయ పరిస్థితిలో తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భముగా ఆదివారం కుడా పాల్గొన్న స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫస్ట్ ఎయిడ్ చికిత్స గురించి మరియు ఉదయం నుండి సాయంత్రం వరకు స్కౌట్స్ మరియు గైడ్స్ కు వివిధ ఆటల పోటీలు మరియు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమములో అధికారుల సంఘం అధ్యక్షులు కోలా మల్లేశం ఏఐటియుసి బ్రాంచి సెక్రటరి రంగు శ్రీను, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఒ హనుమంత రావు, మరియు స్కౌట్స్ మరియు గైడ్స్ గట్టుమల్లు, కె.బుచ్చయ్య, ఎ.దేవేందర్. డి.కుమార్, జే. రవీందర్, సాంబయ్య, ఎం.డి. భషీర్, నిజాముద్దీన్, శశికళ,లక్ష్మి కుమార్, జ్యోతి, నీలిమ,పద్మజ మరియు పాఠశాలల స్కౌట్ మరియు గౌడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ మేయర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన కోలగని శ్రీనివాస్

- రూ.49 లక్షల అభివృద్ధి పనుల ఫైల్ పై తొలి సంతకం చేసిన మేయర్
- అభినందనలు తెలియజేసిన బిజెపి శ్రేణులు, నగరపాలక సంస్థ కమిషనర్, కార్పొరేటర్లు, సిబ్బంది

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ గా కొలగని శ్రీనివాస్ ఆదివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది మేయర్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్ కోలగని శ్రీనివాస్ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం రూ.49 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్ మీద మొదటి సంతకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని మాట్లాడుతూ తనకు మేయర్ గా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వాని కి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. బిజెపి పై నమ్మకంతో ప్రప్రథమంగా కరీంనగర్లో నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పజెప్పిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వ సహకారాలతో నగరపాలక సంస్థలోని 66 డివిజన్ల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు, పౌర సేవలు వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామ న్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థను ఆదర్శవంతంగా , మరింత సుందర నగరంగా తీర్చిదిద్దడానికి అందరికి సహకారంతో ముందు కొనసాగుతామని చెప్పారు.

## శ్రీశ్రీశ్రీ పరమ పూజ్య మహా ప్రేమవతార మూలాది పరా స్వయంభూ సద్గురు పరబ్రహ్మ శ్రీ జై మహా విభూశ్రీ వారి దివ్య అనుగ్రహముతో లోక కళ్యాణార్థం

తెలంగాణ పత్రిక ఎల్లారెడ్డిపేట

సర్వజనుల శ్రేయస్సుకై ఎల్లారెడ్డిపేట వెంకటా పూర్ గ్రామ శివారులో గల రమణీయమైన అటవీ ప్రాంతంలో కొలువైన ఓమౌజయ ప్రజ్ఞాన క్షేత్రం లోనీ ఊర్జిషా మందిరం లో ఆదివారం ఓమౌజయ



శ్రీ పరబ్రహ్మ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. పరార్ధోమౌజయులు త్రిగుణాత్మక సిద్ధాజీ మాట్లాడుతూ... ప్రతి మానవుడికి గురువు చాలా అవసరం అని అన్నారు. ఆధ్యాత్మిక ప్రపంచంలో మనల్ని నడిపించే ముక్తి మార్గం చూపించేది కేవలం ఒక గురువు మాత్రమేనని వారు పేర్కొన్నారు. ఈ యజ్ఞంలో పాల్గొనడం వల్ల మానవుడు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. పరబ్రహ్మ మహారాజు, ఓజోమాత, మహిమ వృక్షం దర్శనం అనంతరం అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ..



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 22:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులను అక్షింతలు వేసి దీవించిన ఆయన, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో వివాహం అనేది ఒక పవిత్రమైన బంధం. నూతన దంపతులు అన్యోన్యంగా ఉంటూ, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలి. పాత మిత్రులు, కార్యకర్తల కుటుంబ వేడుకల్లో పాల్గొనడం ఎప్పుడూ సంతోషాన్నిస్తుంది. అనంతరం వధూ వరుల తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన కొద్దిసేపు ముచ్చటించారు.ఈకార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక టిఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# చేతనగర్‌లో ఉచిత వైద్య శిబిరం





**- పోతంగల్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో**

పోతంగల్ తెలంగాణ పత్రిక పిబ్రవరి 22.

పోతంగల్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చేతనగర్ గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అఖిల్ ఇర్ఫాన్ రోగులకు బిపి షుగర్ పరీక్షలను చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరం సందర్భంగా డాక్టర్ అఖిల్ మాట్లాడుతూ పోతంగల్ పరిసరాల ప్రాంత ప్రజలకు అందుబాటు లో ఉండే విధంగా మాస్టార్ హాస్పిటల్ అత్యాధునిక సదుపాయలతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. స్టార్ హాస్పిటల్ వారు బోధన్ నిజాంబాద్ హాస్పిటల్లో దొరికే వైద్య సదుపాయాలు క్వాలిఫైడ్ డాక్టర్లతో వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. మా హాస్పిటల్ నందు షుగర్ బీపీ థైరాయిడ్ గుండెపోటు గుండెకు సంబంధించిన వ్యాధులకు ఆయాసం ములసరి నిమోనియా ఊపర్తి కుల సమస్యలను తలనొప్పి పక్షవాతం వివిధ రోగాలకు వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు అనంతరం వైద్య సిబ్బందితో పాటు స్థానిక నాయకులు సర్పంచ్ కురాడే కాంతబాయి సునీల్ ఉప సర్పంచ్ గాయ క్వాడ్ యాదవ్‌లను హాస్పిటల్ వైద్య సిబ్బంది ఘనంగా శాలువాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలాజీ, జీపీ సిబ్బంది కపిల్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు రాజన్న సిరిసిల్ల ఐడిఎ ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రామ్ విజయవంతంగా జరిగింది

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

డాక్టర్ విజయ్ కుమార్ అధ్యక్షుడిగా, డాక్టర్ సతీష్ కుమార్ కార్యదర్శిగా, డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి కోశాధికారిగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుద్దాల అశోక్ తేజ హాజరయ్యారు. తన స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో, వైద్యులు అందించే గొప్ప సేవను ఆయన ప్రశంసించారు మరియు వైద్య వృత్తిలో నైతికత, అంకితభావం మరియు కరుణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రోగులకు చికిత్స చేయడంలో మాత్రమే కాకుండా సమాజాన్ని బలోపేతం చేయడంలో కూడా వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ఆయన హైలైట్ చేశారు మరియు సమాజ సంక్షేమం కోసం ఐడిఎ సేవా కార్యకలాపాలను ఆయన ప్రశంసించారు.ఆయన ఆలోచింపజేసే ప్రసంగం సభ్యులను ఎంతో ప్రేరేపించింది మరియు ఈ సందర్భానికి గౌరవాన్ని జోడించింది. కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ రాజేందర్, డాక్టర్ పూర్ణ, డాక్టర్ నరేష్, డాక్టర్ సత్యన్వేష్, డాక్టర్ ఓం బ్రహ్మ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆకాంక్ష,



డాక్టర్ భవాని, డాక్టర్ శిల్ప, డాక్టర్ కీర్తి, డాక్టర్ లహరి, డాక్టర్ ప్రీతి, డాక్టర్ నికిత మరియు డాక్టర్ మౌనిక, వారి ఉనికి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్‌కి దోహదపడింది.

## యూట్యూబర్ శ్రీనివాస్ హత్య కేసులో బిగ్ ట్విస్ట్ స్నేహితుడే సూత్రధారి

**- రచయిత బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసును ఛేదించిన పోలీసులు**
**- ఆర్థిక వివాదాలతో స్నేహితుడే కిరాయి ఇచ్చి హత్య చేయించినట్టు నిర్ధారణ**
**- ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంతో కారును పాలేరు జలాశయంలోకి తోసివేత**
**- ప్రధాన నిందితుడైన స్నేహితుడితో పాటు ముగ్గురు కిరాయి హంతకుల అరెస్ట్**

ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)

రచయిత, యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసు మిస్టరీని తెలంగాణ పోలీసులు ఛేదించారు. ఆర్థిక లావాదేవీల విషయంలో తేడాలు రావడంతో ఆయన స్నేహితుడే కిరాయి హంతకులతో ఈ దారుణానికి పాల్పడినట్టు తేల్చారు. ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంతో ఉన్న కారును జలాశయంలోకి తోసేసినట్టు నిర్ధారించారు. ఈ కేసుకు సంబంధించి శ్రీనివాస్ స్నేహితుడితో పాటు మరో ముగ్గురు కిరాయి హంతకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయంలో ఫిబ్రవరి 14న ఓ కారు పడి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి బయటకు దూకి పారిపోయినట్టు అక్కడి మత్స్యకారులు తెలిపారు. కారును బయటకు తీసి చూడగా, అందులో శ్రీనివాస్ (48) మృతదేహం లభించింది. ఆయన తలపై గాయాలు ఉండటంతో పోలీసులు అనుమానించారు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా అల్లూరు గ్రామ వాసిగా గుర్తించారు. 2014లో 'పవన్ కల్యాణ్ హఠావో-పాలిటిక్స్ బచావో' అనే పుస్తకం ప్రచురించిన తర్వాత శ్రీనివాస్ వార్తల్లోకి ఎక్కారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఇది హత్యేనని అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లోనే కేసులో పురోగతి సాధించి, శ్రీనివాస్



స్నేహితుడు వేణుమాధవరెడ్డితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పి. కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ హఫీజ్, అజ్మత్ అలీ అనే ముగ్గురు కిరాయి హంతకులను అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం, కొన్ని లావాదేవీల కోసం తన జీఎస్టీ ఖాతాను వాడుకునేందుకు శ్రీనివాస్... మాధవరెడ్డికి అనుమతి ఇచ్చారు. అయితే, జీఎస్టీ బకాయిల విషయంలో అధికారుల నుంచి శ్రీనివాస్‌కు నోటీసులు రావడంతో, ఒప్పందం ప్రకారం ఆ డబ్బు చెల్లించాలని మాధవరెడ్డిపై శ్రీనివాస్ ఒత్తిడి పెంచారు. దీంతో అతడిని అడ్డు తొలగించుకోవాలని మాధవరెడ్డి నిర్ణయించుకుని, కిరాయి హంతకులను రంగంలోకి దించాడు. విజయవాడ వెళు తున్న శ్రీనివాస్‌ను నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి వద్ద కారులోనే హత్య చేశారు. ఆ తర్వాత నేరాన్ని కప్పిపుచ్చేందుకు మృతదేహంతో సహా కారును పాలేరు జలాశయంలోకి తోసేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన అంతర్జాతీయ ఆహ్వానం

ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. అమెరికాలోని ప్రముఖ విద్యా సంస్థ హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి అధికారికంగా ఆహ్వానం అందింది. మార్చి 27వ తేదీన హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించనున్న ఏఐ పాలసీ సింపోజియంలో పాల్గొని ప్రసంగిం చేందుకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ వేదిక పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను భవిష్యత్ మౌలిక వసతులుగా ఎలా అభివృద్ధి చేయాలి, డేటా సెంటర్లు, ఎనర్జీ సిస్టమ్స్, కంప్యూటింగ్ సామర్థ్యాల పెంపు వంటి అంశాలపై చర్చ జరగనుంది. ఈ కార్యక్రమానికి భారత్ నుంచి ఆహ్వానం అందుకున్న ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నిలవడం తెలంగాణకు గౌరవకారణంగా ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, పరిశ్రమలు, అకాడమిక్ సంస్థలు కలిసి ఏఐ భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దాలనే అంశంపై చర్చించనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ఏఐ సిటీ ప్రాజెక్టు, రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న ఏఐ ఎకోసిస్టమ్, డేటా సెంటర్ల ఏర్పాటు, టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలపై సీఎం ప్రత్యేకంగా ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. తెలంగాణను ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రపంచానికి వివరించే అవకాశం ఈ వేదిక ద్వారా లభించనుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, టెక్నాలజీ నిపుణులు, అకాడమిక్ నేతలు ఒకే వేదికపై సమావేశమై



ఏఐ భవిష్యత్తు, డిజిటల్ మౌలిక వసతులు, కంప్యూటింగ్ సామర్థ్యాల విస్తరణపై చర్చించనున్నారు. ఏఐ రంగంలో ప్రభుత్వ పాత్ర, పరిశ్రమల భాగస్వామ్యం, పరిశోధన సంస్థల సహకారం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఏఐ సిటీ ఏర్పాటు, డేటా సెంటర్ల అభివృద్ధి, స్టార్టప్‌ల ప్రోత్సాహం, టెక్నాలజీ పెట్టుబడుల ఆకర్షణపై దృష్టి సారించింది.

## గోర్గల్‌లో బీడీల మైసమ్మ బోనాల పండుగ ఘనంగా





జుక్కల్ ఆర్సి / తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22

నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో బీడీల మైసమ్మ బోనాల పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యువకులు డప్పుల వాయిద్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ శాంతి, సౌభ్రాతృత్వం, పంటల సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## సంగారెడ్డిలో సీఎం దిష్టిబొమ్మను దహనం



సంగారెడ్డి ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

కామరెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నేతలు దాడికి నిరసనగా సంగారెడ్డి జిల్లా కేంద్రమైన కొత్త బస్టాండ్ బిజెపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించారు. ఇలాంటి వాహనాలు చేయరాదని పోలీసులు అడ్డుకున్నారు. అడుకోవడంతో బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం సరికాదని ఆమె మాట్లాడుతూ బిజెపి ఆఫీసులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆధీనంలో ఉందని ఎట్ల పడితే అట్లా చేయడం సరికాదని ఆమె విమర్శించారు.

## హిమాయత్‌సాగర్‌లో యువకుడి దారుణ హత్య

**- మృతుడు టోలిచౌకికి చెందిన వ్యాపారి మహ్మద్ అమీర్‌గా గుర్తింపు**
**- హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టారని కుటుంబం ఆరోపణ**
**- పాత కక్షల కోణంలో రాజేంద్రనగర్ పోలీసుల దర్యాప్తు**



ఫిబ్రవరి 22 (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ నగరంలో ఓ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ సమీపంలో నిన్న రాత్రి పాక్షికంగా కాలిపోయిన స్థితిలో ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్‌తో ఘటనాస్థలికి చేరుకుని కీలక ఆధారాలు సేకరించారు. మృతుడిని టోలిచౌకి ప్రాంతానికి చెందిన వ్యాపారి మహ్మద్ అమీర్‌గా పోలీసులు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు పథకం ప్రకారమే అమీర్‌ను హత్య చేసి, ఆ తర్వాత ఆధారాలు లేకుండా చేసేందుకు పెట్రోల్ పోసి నిప్పంటించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పాత కక్షలు లేదా ఇతర కారణాల వల్ల ఈ హత్య జరిగిందా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.